నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం 8 జనవరి 2023

బీటీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు



నవతెలంగాణ -చిన్నకోదూరు

బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు చంద్లాపూర్ సర్పంచు సురగోని చంద్రకళ రవి గౌడ్ తెలిపారు. సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలం చంద్లాపూర్ గ్రామంలోని బిటి రోడ్డు నిర్మాణం పనులు సర్పంచు చంద్రకళ రవి గౌడ్, ఎంపీటీసీ దుర్గారెడ్డి ప్రారంభించారు. మంత్రి హరీష్ రావు జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ సహకారంతో రూ.75 లక్షల రూపాయలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. గ్రామస్తుల తరఫున ప్రయాణికుల తరఫున నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు మంత్రి హరీశ్, జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మెడిసిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్ యాదలక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్యులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జోష్న జనరల్ మెడిసిన్, డాక్టర్ సుప్రియ కంటి స్పెషలిస్ట్ , దినేష్ కుమార్, హాస్పిటల్ సిబ్బంది రాజు, సత్యనారాయణ, పంచాయతీ సెక్రటరీ సతీష్, ఈరమైన మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌జీహెచ్‌ఎంఏ డైరీ ఆవిష్కరణ



నవ తెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం సిద్దిపేట జిల్లా శాఖ డైరీని, క్యాలెండర్‌ను డీఈవో శ్రీనివాసరెడ్డి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రావు, కరీముద్దీన్, రాజ ప్రభాకర్ రెడ్డి, రాజిరెడ్డి, చంద్రశేఖర్, భాస్కర్, కర్ణాకర్ , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం కోటా తగ్గించొద్దు

నవ తెలంగాణ-సిద్దిపేట



రాష్ట్రం ఏర్పడ్డాక 2015 నుంచి అమలవుతున్న ఆరు కిలోల రేషన్ బియ్యం కోటాను ఐదు కిలోలకు తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పేదలకు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని, తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సిద్దిపేట ఎమ్మార్పీఎస్ టౌన్ కోఆర్డినేటర్ పెర్క ప్రశాంత్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం మీద ఆధారపడి బతుకుతున్న దాదాపు కోటి మందికి ఆకలి మిగిలించే విధంగా ఉన్న నిర్ణయం ఉపసంహరించుకోవాలని కోరారు.


బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



నవతెలంగాణ-మర్కుక్

జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు 6 నుంచి 14 సంవత్సరాల పిల్లలు బడిలోనే ఉండాలని, దీనిపై ఇంటింటి సర్వే నిర్వహించామని మర్కుక్ పాఠశాల సీఆర్పీ బాదావత్ లచ్చిరాం నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన మర్కుక్‌లో శనివారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. ఈ సర్వే ముఖ్య ఉద్దేశం 19 సంవత్సరాల లోపు పిల్లలు విద్య సంస్థలోనే ఉండాలన్నారు.

దుబ్బాకపై కొత్త గురి



దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గం

- ఎంపీ వద్దు.. అసెంబ్లీే ముద్దంటున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి
- దుబ్బాక అసెంబ్లీ సీటుపై నజర్
- నియోజకవర్గంలో నిత్యం పర్యటనలు
- మళ్లీ యాక్టీవ్ రాజకీయాల్లో సుజాత, సతీష్‌రెడ్డి
- టికెట్ మాకే వస్తుందన్న ధీమా
- రామలింగారెడ్డి కుటుంబానికా? ప్రభాకర్‌రెడ్డికా?
- కేసీఆర్, హరీశ్‌రావు మొగ్గు ఎటు వైపో..!

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

దుబ్బాక నియోజకవర్గంపై ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి గురి పెట్టారు. ఈసారి ఎంపీ టికెట్ వద్దు.. అసెంబ్లీ టికెటే ముద్దంటూ పావులు కదుపుతున్నారు. నియోజకవర్గంపై కేంద్రీకరిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధి కంటే దుబ్బాక అసెంబ్లీ పరిధిలోనే ఎక్కువ సమయం కేటాయిస్తూ పార్టీ కార్యక్రమాల్లో యాక్టీవ్ రోల్ పోషిస్తున్నారు. మరో పక్క రామలింగారెడ్డి కుటుంబం కూడా మళ్లీ యాక్టీవ్ పాలిటిక్స్ చేస్తున్నారు. సుజాత, కూమారుడు సతీష్‌రెడ్డి ఇద్దరూ నియోజకవర్గంలో కార్యక్రమాలను పెంచారు. టికెట్ తమ కుటుంబానికే వస్తుందనే ధీమాతో కేంద్రీకరణ పెంచారు. బీఆర్ఎస్ నుంచి దుబ్బాక టికెట్ ఆశిస్తున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి అధిష్టానం అవకాశం ఇస్తుందా? లేక రామలింగారెడ్డి కుటుంబానికి మరో ఛాన్స్ ఇస్తుందా? అనేది చూడాలి.

సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సొంత సిద్దిపేట జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. వీటిల్లో గజ్వేల్, సిద్దిపేటలో కేసీఆర్, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. హుస్నాబాద్‌లోనూ బీఆర్ఎస్ నుంచి సతీష్‌కుమార్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈ మూడు స్థానాల్లో మళ్లీ గు లాబీ జెండా గుబాలించే అవకాశాలే ఎ క్కువగా ఉన్నాయి. ఇక దుబ్బాక అసెం బ్లీ సీటే అసలు సమస్యగా ఉంది. అక్క డి నుంచి ఉప ఎన్నికల్లో బీజేపీ నుంచి రఘునందర్‌నావు గెలిచారు. ఆ ప్రభా వం తెలంగాణ అంతటా పడి బీఆ



ర్ఎస్‌కు పెద్ద సవాల్‌గా మారింది. వ చ్చే ఎన్నికల్లో సీన్ రిపీట్ కాకుండా బీఆ ర్ఎస్ అధినేత వ్యూహరచన చేస్తున్నారు. అక్కడ బీజేపీని ఓడిం చడమే లక్ష్యంగా కేసీఆర్, హరీశ్‌రావు దుబ్బాక నియోజకవర్గ అభి వృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. వందల కోట్ల నిధులిస్తూ పలు అభివృద్ధి పనులు చేస్తున్నారు. బీజేపీకి దీటైన అభ్యర్థిని బరిలోకి దించడం ద్వారా రఘునందన్‌ను ఓడించగలమనే అంచనాలో బీఆర్ఎస్ అధిష్టానముంది. వచ్చే ఎన్నికల్లో దుబ్బాక నుంచి గెలుపు గుర్రాన్ని సిద్ధం చేస్తున్నట్లు చర్చనడుస్తోంది.

దుబ్బాకలో 'కొత్త' కేంద్రీకరణ

దుబ్బాకలో ఎలాగైనా వచ్చే ఎన్నికల్లో గెలిచి తీరాలని పార్టీ అధిష్టానం బావిస్తున్నందున తనకు అవకాశం వస్తుందనే నమ్మకంతో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు. అందుకే ఆయన కొంత కాలంగా దుబ్బాక నియోజకవర్గంలో కేంద్రీకరించి పనిచేస్తున్నారు. రెండు సార్లు మెదక్ ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఆయన మొదటి నుంచీ అసెంబ్లీ బరిలో దిగాలనే ఆశించారు. పార్టీ అధినేత కేసీఆర్, హరీశ్‌రావు సర్దిచెప్పడంతో ఎంపీగానే పోటీ చేసి గెలిచారు. దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి అకాల మరణం తర్వాత వచ్చిన ఉప ఎన్నికల్లో కూడా తాను పోటీ చేస్తానని కేసీఆర్, హరీశ్‌రావును కోరారు. అప్పట్లో రామలింగారెడ్డి కుటుంబానికే ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభాకర్‌రెడ్డికి సర్దిచెప్పారు. రామలింగారెడ్డి భార్య సుజాతకు టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయాక సుజాత రాజకీయాల్లో అంత యాక్టీవ్‌గా లేరు. దీంతో ప్రభాకర్‌రెడ్డి ఇదే అదునుగా నియోజకవర్గంపై కేంద్రీకరించారు. పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు, అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ హెూదాలో ఎంపీగా దుబ్బాకలో బీజీగా పర్యటిస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి కావాలనే రాజకీయ లక్ష్యంతోనే దుబ్బాకపై కన్నేసినట్లు కొందరు చెబుతున్నారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు దీటైన అభ్యర్థిని తానే అంటున్నారు. రెండు సార్లు ఎంపీగా గెలిచి పనిచేయడం, నియోజకవర్గమంతా ప్రజలకు సుపరిచితులు కావడం, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం, ఆర్థిక బలం, అంగబలం ఉండడంతో గెలిచి తీరుతాననే భరోసాతో ముందుకు సాగుతున్నట్లు ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. పైగా సీఎం కేసీఆర్‌కు సన్నిహితుడు కాకుండా నమ్మకస్తుడుగా ఉన్నందున తనకే టికెట్ వస్తుందని బావిస్తున్నారు.

యాక్టీవ్ అయిన సుజాత, సతీష్‌రెడ్డి



భర్త రామలింగారెడ్డి చనిపోవడం, వెంటనే ఉప ఎన్నికల్లో ఓడిపోవడంతో సుజాత యాక్టీవ్ రాజకీయాలకు దూరమయ్యారు. కుమారుడు సతీష్‌రెడ్డి కూడా బీఆర్ఎస్‌లో యాక్టీవ్‌గా ఉండలేదు. వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నందున మళ్లీ తల్లీకొడుకు యాక్టీవ్ అయ్యారు. ఇద్దరు కూడా నియోజకవర్గంలో పలు కార్యక్రమాల పేరిట పర్యటిస్తున్నారు. శుభ, అశుభ కార్యక్రమా లకు హాజరవుతూ క్యాడర్‌కు దగ్గరవతున్నా రు. సతీష్‌రెడ్డి యూ త్‌ను పోగేస్తూ కార్యక్రమాలు చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాలతో పాటు సొంతంగా కొన్ని కార్యక్రమాలు చేస్తు న్నారు. రామలింగారెడ్డి జర్నలిస్టుగా తెలంగాణ ఉద్యమకారుడుగా మాజీ ఎమ్మెల్యేగా దుబ్బాక నియోజకవర్గంలో ప్రజల ఆధరణ పొం దిన నాయకుడుగా ఉన్నారు. ఆయన కుటుంబానికి మరోమారు టికెట్ ఇవ్వడం ద్వారానే న్యాయం చేకూ రుద్దనే వాదన ఉంది. ఆ వాదన బలంగా వినిపిస్తే మరో సారి టికెట్ తల్లీకొడుకుల్లో ఎవరికో ఒకరికి రావచ్చనే చర్చ కూడా ఉంది. టికెట్ కోసం యాక్టీవ్ కావాలనే ఉద్దేశంతోనే కార్యక్రమాల్ని పెంచారు. బీఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోతే పరిస్థితి ఏంటనేది వేచి చూడాలి.

బీజేపీని ఓడించే అభ్యర్థి ఎవరో వారికే ఛాన్స్?

దుబ్బాకలో బీజేపీని ఓడించే అభ్యర్థి బీఆర్ఎస్‌కు కావాలి. ప్రస్తుతం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డితో పాటు రామలింగారెడ్డి కుటుంబం కూడా టికెట్ ఆశిస్తున్నారు. వీరిలో ఎవరికిస్తే బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావును ఓడించగలరనే లెక్కలు వేస్తున్నారు. పలు కోణాల్లో సర్వేలు కూడా జరుగుతున్నట్లు చర్చ ఉంది. ముఖ్యంగా సిద్దిపేటలో హరీశ్‌రావు గెలుపు సునాయసం. గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ కూడా గెలుపు కూడా ఖరారే అంటున్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లోనూ హరీశ్‌రావే అంతా తానై పనిచేస్తారు. ఇక దుబ్బాకలోనూ తానే బాధ్యత తీసుకోనున్నారు. అక్కడ కాస్త పోటీ గట్టిగా ఉండనున్నందున గెలిచే అభ్యర్థినే బరిలోకి దించాలని బావిస్తున్నారు. కేటీఆర్, హరీశ్‌రావు ఎవరికి ఛాన్స్ ఇస్తే వారే బరిలో దిగాల్సి ఉంటది. ఎంపీ ప్రభాకర్‌రెడ్డితో పాటు రామలింగారెడ్డి కుటుంబం కూడా బీఆర్ఎస్‌కు ముఖ్యం కావున ఎవర్నీ ఒప్పిస్తారో...? ఎవర్ని నొప్పిస్తారో..? వేచి చూడాలి.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ



నవ తెలంగాణ-మిరుదొడ్డి

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన బాధిత కుటుంబాన్ని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. రుద్రారంలో ఇటీవల జంగం నాగరాజు తల్లి మరణించిన విషయం తెలుసుకొని శనివారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, టిఆర్ఎస్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

మృతురాలు కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-తొగుట

అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన దావులగళ్ల రామవ్వ కుటుంబాన్ని బీజేపీ నాయకులు పరామర్శించారు. గుడికందుల గ్రామంలో ఇటీవల దావుల గళ్ల పోచయ్య సతీమణి రామవ్వ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయం తెలుసుకొన్న బీజేపీ నాయకులు శనివారం దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘు నందన్ రావు ఆదేశాల మేరకు ఆ కుటుంబానికి క్వింటాల్ బియ్యం, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విభీషణ్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,ఎల్లం, బూత్ అధ్యక్షులు ఉప్పరి శ్రీను,బీజేవైఎం మండల అధ్యక్షుడు కళ్యాణ్ దాస్, కరుణాకర్, రాకేష్, మహేష్ పాల్గొన్నారు.

భారత్ కిసాన్ వెల్ఫేర్ ఫౌండేషన్ రాష్ట్ర చైర్మన్‌గా పెర్క కుమారస్వామి



నవతెలంగాణ-మద్దూరు

భారత్ కిసాన్ వెల్ఫేర్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన పెర్క కుమారస్వామిని నియమించినట్లు ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు కామెరి చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ తనపై నమ్మకంతో చైర్మన్‌గా బాధ్యతలను అప్పగించినందుకు వ్యవస్థాపక అధ్యక్షులకు డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను రైతులకు అందేలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పనిచేస్తానని తెలిపారు. అలాగే సామాజిక సేవ కార్యక్రమాలు సైతం చేస్తానని తెలిపారు. రానున్న రోజులలో ప్రతి నియోజకవర్గంలో సి, ఎస్, జి, పి, ఎన్, జి ఆధ్వర్యంలో బయోగ్యాస్ ప్లాంట్లను స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు

మండలస్థాయిలో ఆంగ్లం ప్రతిభా పరీక్ష





నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్టీటీఏ) ఎస్ఈఆర్టీ తెలంగాణ, భారత్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నంగునూరు ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ప్రతిభ పాటవ నిర్వహించినట్లు ఈఎల్టీటీఏ మండల కో కన్వీనర్ జి కన్యాలాల్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 8, 9 చదివే విద్యార్థులకు మండల స్థాయిలో ఆంగ్ల భాషలో స్పెల్ విజర్డు, స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించారు. స్పెల్ విజర్డ్ పరీక్షలో అవినాష్ రెడ్డి జడ్పిహెచ్ఎస్ నర్మెట్ట ప్రథమ, అక్షయ జడ్పిహెచ్ఎస్ అంక్షాపూర్ ద్వితీయ స్థానంలో నిలిచారు. స్టోరీ టెల్లింగ్ పరీక్షలో కే శరణ్య జడ్పిహెచ్ఎస్ నంగునూరు ప్రథమ, నినిత జడ్పిహెచ్ఎస్ బద్దిపడగ ద్వితీయ స్థానంగా నిలిచారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను నంగునూరు ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఎల్టీటీఏ మండల ప్రతినిధులు ఆర్. సత్యనారాయణ రెడ్డి, ఆనంద్ రెడ్డి, ఎల్లం, నాగరాణి,శ్రీశైలం, ఉపాధ్యాయులు వంశీకృష్ణ, నరేష్ పాల్గొన్నారు

నవతెలంగాణ-జగదేవపూర్: ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఎల్టా ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు శనివారం నిర్వహించారు. ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగదేవపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్ హాజరయ్యారు. స్పెల్ విజార్డులో మొదటి రెండో బహుమతులు ఎం పూజిత, వై భరత్ జడ్పీహెచ్ఎస్ తీగుల్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు వచ్చాయి. స్టోరీ టెల్లింగ్ లో ప్రథమ బహుమతి బి అశ్విని, జడ్పిహెచ్ఎస్ చాట్లపల్లి ద్వితీయ బహుమతి నిశాంత్ జడ్పీ జిహెచ్ఎస్ జగదేవపూర్ గెలుచుకున్నారు. విజేతలకు బహుమతులు అందించారు. మండల కన్వీనర్ యాదిరెడ్డి, కో- కన్వీనర్ రవి, జిల్లా కన్వీనర్ నర్మదా ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు జ్యోతి రెడ్డి, హరికిషన్ నరసింహారెడ్డి రామచంద్రారెడ్డి ,శ్రీధర్, మేనక, శశికళ ,పుష్ప , ప్రవీణ్,అశోక్ పాల్గొన్నారు.

హక్కులను కాపాడేది న్యాయ వ్యవస్థ



సిద్దిపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి స్వాతిరెడ్డి

నవ తెలంగాణ-సిద్దిపేట

హక్కులను కాపాడేది న్యాయ వ్యవస్థ అని, హక్కులకు భంగం కలిగినప్పుడు జిల్లా న్యాయ సేవధికార సంస్థను ఆశ్రయిస్తే సత్వర న్యాయం దొరుకుతుందని జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి స్వాతిరెడ్డి అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు పట్టణంలోని నారాయణ స్కూల్లో న్యాయ అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకో వలన్నారు. పని ప్రదేశాల్లో, ఇంట్లో లైంగిక వేధింపులకు గురైతే నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. పోక్సో చట్టం గురించి వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, న్యాయవాది సిహెచ్ రాము యాదవ్, న్యాయ సేవదికార సంస్థ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి మార్చురీలో గుర్తు తెలియని మృతదేహం

- 25 రోజులు చికిత్స...ఆచూకి తెలుసుకోని ఆసుపత్రి వర్గాలు
- చిన్న వద్ద ఆధార్...లక్ష్మయ్య కేస్‌షీట్‌లో ఊరు పేరు
- అయినా బంధువులకు సమాచారమివ్వని పరిస్థితి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పిటల్ మార్చురీలో గుర్తు తెలియని మరో శవం భద్రపరిచారు. పట్టణ సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... డిసెంబర్ 10న నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబులెన్స్‌లో ఒక వ్యక్తిని చిక్సిత కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అతన్ని ఆసుపత్రిలో చేర్చుకున్న వైద్యులు చికిత్స అందించారు. చికిత్స పొందుతూ అతను ఈ నెల 6న మతి చెందాడు. నర్సాపూర్ ఆసుపత్రి నుండి తీసుకువచ్చిన పేషెంట్ కేస్ షీట్ ఆధారంగా మృతుని పేరు లక్ష్మయ్య, నర్సింహులు(80) అని రాసి ఉందని సీఐ తెలిపారు. మతుడు మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రాయిలాపూర్ గ్రామమని కేస్ షీట్‌లో పేర్కొన్నారని తెలిపారు. మతుని బంధువులు ఎవరైనా ఉంటే సంగారెడ్డి పోలీసులను సంప్రదించాలని సీఐ కోరారు.

25 రోజులు ఆస్పత్రిలో..

డిసెంబర్ 10 నర్సాపూర్ ఆస్పత్రి నుంచి అంబులెన్స్‌లో తీసుకొచ్చిన వ్యక్తికి సంగారెడ్డి ఆసుపత్రిలో 25 రోజుల పాటు చిక్సిత చేశారు. ఇన్ని రోజుల పాటు అతని బంధువులెవరనేది తెలుసుకుని సమాచారం ఇవ్వని పరిస్థితి ఉంది. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లకు వైద్యం చేయడం, చనిపోతే మార్చురిలో పడేయడమే పని అన్నట్లుగా ఆసుపత్రి వర్గాలు బావిస్తున్నాయి. ఒక వ్యక్తికి చికిత్స చేయాలంటే అతని పూర్తి వివరాలు తెలుసుకువాలి. ప్రాణాపాయ పరిస్థితి ఉన్నప్పుడు అతనికి చికిత్స చేయాల్సి వస్తే అతని సంబంధికుల అంగీకారం తీసుకోవాలి. అలాంటి పార్మాలీస్ ఏవీ పట్టనట్లుగా వైద్యం చేస్తున్నారు. చనిపోగానే మార్చురిలో పడేస్తున్నారు. ఝరాసంగంకు చెందిన చిన్న అనే యువకుడు రోడ్డు ప్రమాదానికి గురైతే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకొచ్చి చికిత్స చేశారు. ఆరు రోజుల పాటు చిక్సిత చేసిన వైద్యులు అతని ఆచూకి తెలుసుకుని బంధువులకు సమాచారమివ్వలేదు. చనిపోయాక మార్చురిలో పడేశారు. ప్రమాదానికి రైతున చిన్న పాయింట్ జేబులో ఆధార్‌కార్డు, డ్రైవింగ్ లెసెన్స్ ఉంది. వాటిని మొదట్లోనే చూసి ఉంటే అతనికి మెరుగైన చిక్సిత కోసం బంధువులు హైదరాబాద్ తీసుకెళ్లేవాళ్లు. అలా జరిగితే అతను బతికే అవకాశాలుండేవి. వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే 14 రోజుల తర్వాత మృతదేశం అప్పజెప్పారు. లక్ష్మయ్య అనే వృద్ధుడి పరిస్థితి కూడా అంతే. 25 రోజుల పాటు చికిత్స చేసిన వైద్యులు అతని ఆచూకి ఏమిటో తెలుసుకోలేదు. పోలీసులకు కూడా సమాచారమివ్వలేదు. చిన్న అనే యువకుడి సంఘటన వెలుగు చూశాక జరిగిన ఆందోళనలు, మంత్రి హరీశ్‌రావు సీరియస్ అవ్వడంతో పోలీసులు, ఆస్పత్రి బాధ్యులు అప్రమత్తమయ్యారు. మృతుడు లక్ష్మయ్య ఆచూకి కోసం మీడియా ద్వారా ప్రకటన చేశారు.

బెంగళూరు బేకరీ యజమానికి రూ.5 వేల జరిమానా



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్ర కుమార్ శనివారం పలు వార్డుల్లో పర్యటించారు. పలు షాపులను తనిఖీ చేశారు. బెంగళూరు బేకరీలో నిషేధిత ప్లాస్టిక్ కవర్లు ఉండడాన్ని గమనించి షాపు యజమానికి రూ.5 వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్లాస్టిక్ వస్తువులు వాడకూడదని, ప్లాస్టిక్ వస్తువులను విక్రయించినా వినియోగం చేసిన వారికి రూ. 5 వేలు, ఉత్పత్తి చేసినా, నిల్వ ఉంచినా, అమ్మినవారికి ఒక లక్ష రూపాయల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. షాపు లైసెన్స్ లేని వర్తక, వ్యాపార షాపు యజమానులు పురపాలక సంఘం కార్యాలయంలో లైసెన్సుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్క షాపు విధిగా షాపు లైసెన్సు కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పత్రికలు తోడ్పడాలి



నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రజా సమస్యలు పరిష్కా రం చేసే దిశగా పత్రికలు తోడ్ప డాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, హుస్నాబా ద్ ఎంపీపీ లకావత్ మానస సు భాష్ అన్నారు. శనివారం హు స్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో నవతెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు తరాల లతా మహేందర్, గంగం మదన్ మోహన్ రెడ్డి, బత్తుల సునీత శ్రీనివాస్, పోలవేణి లత సంపత్, కేశిరెడ్డి రామచంద్రారెడ్డి, గీకురు రాజేశ్వరి వెంకటేశం, మాజీ మార్కెట్ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, ఎంపీడీవో కుమారస్వామి,నవ తెలంగాణ రిపోర్టర్ బొడుమల్ల సంపత్ పాల్గొన్నారు.


కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి



నవ తెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రంలో ఉన్న కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంటా నాగయ్య డిమాండ్ చేశారు. శనివారం సిద్దిపేటలో సంఘ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ పదాలే వినపడవు అని మాట్లాడిన కేసీఆర్, ప్రస్తుతం కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్‌ను రెగ్యులరైజ్ చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న కేజీబివి, మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ ని పని చేయిస్తు దానికి కూడా ప్రతినెల వేతనాలు చెల్లించడం లేదని, తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తక్షణమే జాబ్ చార్ట్ ప్రకటించాలని, కనీస వేతనం 30 వేలు అందించాలని డిమాండ్ చేశారు. ఈనెల 11న హైదరబాద్ లో కేజిబివి మహాసభను నిర్వహిస్తున్నామని, దీనికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్కూళ్ల నుండి వర్కర్స్ తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేజిబివి సిబ్బంది మాధవి, పద్మ, కవిత పాల్గొన్నారు.

వైద్యాధికారి సన్మానించిన ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-తొగుట

మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాధ్యతలు చేపట్టిన నూతన వైద్యాధికారి రాధాకిషన్‌ని ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పంచాయతీ కార్యదర్శులకు 2వ విడత కంటి వెలుగుపై అవగాహన కల్పించారు. అంతకుముందు నూతన వైద్య అధికారి రాధాకిషన్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్,ఎంపిఓ, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ లు గంగని గళ్ళ మల్లయ్య,బొడ్డు నర్సింలు,ఘనపురం ఎంపీటీసీ శరత్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రా రెడ్డి,సుతారి రమేష్,మంగా నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి







- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం గజ్వేల్ లో సమీకృత భవనంలో వైద్యులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జనవరి 18 నుంచి కంటి వెలుగు కార్యక్రమం రెండో విడత ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. తెలంగాణలో కంటి సమస్యలు ఉన్నందున ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దష్టి పెట్టి మొదటగా గజ్వేల్ నియోజకవర్గంలో తూప్రాన్ మండలం వెంకటాపూర్ లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యం రెడ్డి, ఎంపీడీవో మచ్చేందర్, గజ్వేల్ మండలం పరిషత్ అధ్యక్షులు దాసరి అమరావతి శ్యాం మనోహర్. మండల పరిషత్ ఉపాధ్యక్షులు కష్ణ గౌడ్, సర్పంచులు ఎంపీటీసీలు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.


కంటివెలుగుపై అవగాహన

నవ తెలంగాణ-దుబ్బాక: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18 నుంచి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపడుతున్న సందర్భంగా పురపాలిక పరిధిలోని 20 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు ప్రభుత్వ సూచనల మేరకు కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి కోరారు. శనివారం పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్ హాజరయ్యారు. రామక్కపేట, తిమ్మాపూర్ పిహెచ్ సి ల మెడికల్ ఆఫీసర్లు డా.హిమబిందు,డా.భార్గవి లు కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించిన పలు సూచనలను వివరించారు.కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

కంటివెలుగు కార్యక్రమంపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-చేర్యాల : కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంపై మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు చేపట్టిందని,అందులో భాగంగా అందత్వ రహిత తెలంగాణను సాధించే క్రమంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం ఈనెల18 నుండి మొదలుకొని 144 రోజులు మండలం లోని అన్ని గ్రామాల్లో పూర్తి చేయడం జరుగుతుందన్నారు.ఈ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు చేస్తారని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సదస్సులో ఎంపీడీవో తారీక్ అన్వర్,ఎంపీఓ మెహబూబ్ అలీ, వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి,ముస్త్యాల పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ నాజియా, ఎంపీటీసీ లు,సర్పంచ్ లు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
2
సంగారెడ్డి
ఆదివారం 08 జనవరి 2023



స్త్రీ నిధి రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-వట్‌పల్లి

మండల సమైక్య గ్రూపుల సభ్యులు బ్యాంకు లింకేజీతో స్త్రీ నిధి రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించి.. వాటిని సద్వినియోగపరచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సంగారెడ్డి డీఆర్‌డీఓ శ్రీనివాసరావు తెలిపారు. శని వారం నిర్వహించిన మండల సమైక్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. మండల సమైక్య గ్రూపుల అభివృద్ధికి శ్రీనిధి రుణాలు ఎంతగానో తోడ్పడు తున్నాయన్నారు. అంతకుముందు ఆయా గ్రామాలకు సంబంధించిన వివోలు, సీసీలు మంచి ప్రతిభను కనపరచి రుణాల రికవరీలో లావాదేవీల విషయములో ముందుండడంతో శాలువాలతో వారిని డీఆర్‌డీఓ సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఎం చంద్రశేఖర్, ఆయా గ్రూపులకు చెందిన వారు తదితరులు పాల్గొన్నారు.



దుకాణాల కేటాయింపు సముచితంగా నిర్ణయించాలి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో ప్రభుత్వం నూతనంగా నిర్మించిన సమీకృత దుకాణ సముదాయంలో.. దుకాణాల కేటాయింపును సముచితంగా నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ శరత్‌కు మాజీ కౌన్సిలరర్ నామ రవి కిరణ్ శనివారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంప్లెక్స్ ముందు భాగం, వెనక భాగం మరియు మొదటి మరియు రెండో అంతస్తులలో అన్ని దుకాణాలకు కలిపి అధికారులు వేలంపాటలో ఒకేధర(రూ.20వేలు) నిర్ణయించారన్నారు. అయితే వెనుక వరుసలో ఉన్న దుకాణాలు, మొదటి అంతస్తులోని దుకాణాలకు పేద, మధ్యతరగతి వ్యాపారస్తులను దృష్టిలో ఉంచుకొని వేలంపాట ధరను తగ్గించాలని కలెక్టర్‌ను కోరినట్టు తెలిపారు.





రోడ్డుపైనే విద్యుత్ తీగలు

నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని దొబ్బకుంట పంచాయతీ పరిధిలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలను నిర్మాణపనులు చేపడుత న్నారు. అయితే విద్యుత్ తీగలను ప్రమాద కరంగా రోడ్డుపైనే పరుస్తూ నిర్మాణ పనులు చేపడుతున్నారు. నిత్యం రద్దీగా ఉన్న రోడ్డు కావడంతో.. భారీ వాహనాలు తిరగడంతో తీగలన్ని చితికిపోయాయి. అయినప్పటికీ అలాగే రోడ్డుపై పరిచి పనులు చేస్తున్నారు. ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా పనులు చేపట్టడం పట్ల పలువురు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరగకముందే జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.



టీయూడబ్ల్యూజే జహీరాబాద్ అధ్యక్షులుగా మిన్హాజ్

నవతెలంగాణ-జహీరాబాద్

టీయూడబ్ల్యూజే జహీరాబాద్ అధ్యక్షులుగా ఎం.డి మిన్హాజ్‌ను ఎన్నుకున్నారు. జహీరాబాద్ ప్రెస్‌క్లబ్, టీయూడబ్ల్యూజే సమావేశం శనివారం స్థానిక అతిథి హోటల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో జహీరాబాద్ ప్రెస్‌క్లబ్ కార్యవర్గానికి యునానిమస్‌గా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎండి మిన్హాజ్ (రహమత్), ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా ఎండి అయుబ్ ను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి ఫైసల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి, విష్ణు ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు అనిల్, ప్రధాన కార్యదర్శి అసిఫ్, జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ హాజీ అలీ, కోశాధికారి మసూద్ ఖాన్‌తో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరయ్యారు. జహీరాబాద్ నియోజక వర్గంలోని అన్ని మండలాల నుండి అధిక సంఖ్యలో విలేకరులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.



పాఠశాల అభివృద్ధి పనుల పరిశీలన

నవతెలంగాణ-న్యాల్‌కల్

మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా మామిడ్గి ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పనులను సర్పంచ్ చంద్రప్ప శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో సౌకర్యాలు సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బందులు పడేవారన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మన ఊరు-మనబడి కార్యక్రమంతో ఆ ఇబ్బందులన్నీ తొలగిపోనున్నాయన్నారు. పాఠశాల చుట్టూ పహరీ ఏర్పాటు, భోజనశాలకు కిచెన్‌షెడ్‌లను రూ.19.50 లక్షలతో నిర్మిస్తున్నామన్నారు. ఈ పనులు కూడా చకాచకా సాగుతున్నాయన్నారు. త్వరలోనే అన్ని హంగులతో పాఠశాల భవనాలు ఏర్పాటు అవుతాయన్నారు. సర్కార్ బడులో సమస్యలు దూరం కావడంతో గ్రామస్తులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల హెచ్‌ఎం బ్రహ్మయ్య, విద్యా కమిటీ పాఠశాల చైర్మన్ రమేష్, ఉపాధ్యాయులు శాంతయ్య స్వామి, ప్రశాంత్ కుమార్ తదితరులు ఉన్నారు.



పత్తి రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-మునిపల్లి

పత్తి రైతులకు మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని మేళాసంగం గ్రామ శివారులో గల మంగళ్నార్తి, రామేశ్వరం పత్తి మిల్లులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత రెండేండ్లుగా పత్తి రైతులకు దిగుబడి రాలేదని దీనికితోడు.. మద్దతు ధర రాలేదన్నారు. కానీ ఈ సంవత్సరం పంట దిగుబడి వచ్చినప్పటికీ మద్దతు ధర లేక తీవ్ర నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు ప్రభుత్వం స్పందించి పత్తి క్వింటాల్‌కు రూ.15వేలు నిర్ణయించి రైతులను ఆదుకోవాలన్నారు. ఆయన వెంట తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు నరేష్, మండల అధ్యక్షుడు శేఖర్, మండల కార్యదర్శి జగన్, రమేష్, రాజు, మహిపాల్ తదితరులు ఉన్నారు.



ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఇంటి పన్నులతోనే గ్రామపంచాయతీ అభివృద్ధి జరుగుతుందని.. కాబట్టి గ్రామస్తులందరూ సహకరించి పన్నులు చెల్లిస్తే, గ్రామాభివృద్ధికి తోడ్పాటును అందించిన వారవుతారని మామిడ్గి సర్పంచ్ చంద్రప్ప అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మామిడ్గి గ్రామపంచాయతీలో శరవేగంగా ఇంటి పన్నుల వసూళ్లు జరుగుతున్నదన్నారు. ప్రతీ ఒక్కరూ విధిగా పన్నులు చెల్లిస్తున్నాం న్నారు. ఇప్పటివరకు రూ.16,000 ఇంటి పన్నులు వసూలు చేశామన్నారు. కార్యదర్శి గౌస్, గ్రామస్తులు రమేష్, వీఆర్‌ఏ ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

రేపు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని ముంగి చౌరస్తాలో గల ఎస్‌ఎల్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో రేపు (సోమవారం) కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం ఉంటుందని డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కే.మాణిక్ రావు చేతుల మీదుగా చెక్కులు అందజేస్తారన్నారు. ఉదయం10 గంటల వరకు ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొనాలన్నారు.

జాడలేని యంత్రలక్ష్మి



- నాలుగేండ్లుగా నిధులు కేటాయించని సర్కార్
- కలగానే సబ్సిడీపై పనిముట్ల పంపిణీ
- చేసేది లేక అద్దెకు తెచ్చుకుంటున్న రైతన్నలు

నవతెలంగాణ-కొండాపూర్

రైతాంగ సంక్షేమానికి అంటూ ప్రభుత్వాలు పలు రకాల పథకాలను ప్రకటిస్తున్నప్పటికీ.. వాటి అమలు మాత్రం జరగడం లేదు. పేరుకు పథకాలను తీసుకువచ్చామని చెబుతున్నప్పటికీ.. కొన్ని రోజులకే వాటి పేరు కూడా వినబడడం లేదు. పథకాలను ప్రారంభించిన రెండు, మూడేండ్ల తరువాత వాటి జాడ కూడా కనిపించడం లేదు. ఇప్పుడు యంత్రలక్ష్మి కూడా ఆ కోవాలోనే చేరింది. రైతులకు సబ్సిడీపై వ్యవ సాయ పరికరాలను అందించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని తీసుకు వచ్చినా.. నేడు ఈ పథకం అమలు ఎక్కడా కనిపించడం లేదు.

సాగులో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా రైతులకు వ్యవసాయ పరికరాలను 50శాతం సబ్సిడీపై అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యంత్రలక్ష్మి పథకాన్ని అమల్లోకి తెచ్చింది. దీని ద్వారా రైతులకు ట్రాక్టర్లు, ఇతర ఆధునిక వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై ఇస్తామని ప్రకటించింది. ఆధునిక వ్యవసాయ పరికరాలను రైతులం దరికీ అందుబాటులోకి తీసుకువచ్చి తద్వారా ఖర్చు తగ్గించి రైతుకు ఎక్కువ లాభాలు కలిగించే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలుచేస్తున్నట్టు తెలిపింది. ఈ పథకం ఆరంభించి మూడేండ్ల పాటు ట్రాక్టర్లు సబ్సిడీపై సరఫరా చేశారు. కానీ ప్రస్తుతం సాగు సామగ్రి (గొర్రు, నాగళ్లు, దమ్ముచక్రాలు, రోటోవేటర్లు, కేజీవీ ల్సు తదితరాలు) మాత్రం ఇవ్వడం లేదు. అలాగే హర్వెస్టర్లు, వరినాటే యంత్రాలను కూడా 50శాతం సబ్సిడీతో సరఫరా చేస్తామని చెబుతున్నా ఆచరణలో మాత్రం ఎక్కడా కానరావడం లేదు. గతంలో యంత్రలక్ష్మి పథకం కింద కేటాయించిన నిధుల్లో సగానికి పైగా ట్రాక్టర్లకే కేటాయించారు. దీంతో సన్న, చిన్నకారు రైతులకు సాగు సామగ్రి అందలేదు. ఈ సారైనా యంత్రాలు అందుతాయా ? లేదా అని ఆశతో ఎదురు చూస్తున్నారు.

ఈ పథకం ఆరంభంలో ఇందులో సగం నిధులు ట్రాక్టర్ల రాయితీకే కేటాయించారు. వీటిపై కూడా మండలంలో పలు వివాదాలు కూడా చెలరేగాయి. అయితే సబ్సిడీ విడుదల విషయంలో సర్కార్ జాప్యం చేసింది. ప్రభుత్వం ఇస్తామన్న 50శాతం సబ్సిడీ చాలా మందికి సకాలంలో అందలేదు. దీంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక యంత్ర లక్ష్మి ద్వారా సబ్సిడీపై ఇచ్చే యంత్రపరికరాలు జాడ మాత్రం ఎక్కడా లేదు. మూడున్నర ఏండ్ల నుంచి సబ్సిడీపై ఇచ్చే వ్య వసాయ పరికరాల ఊసే లేదు. నిధులు కేటాయింపులు ఆగి పోయాయి. గత సంవత్సరం రబీకి పనిముట్లు అందు తా యని రైతులు భావించినా.. వీటి ప్రస్తావనే లేకుండా పోయి ంది. ఇప్పుడు ఖరీఫ్ నెల ప్రారంభం అయ్యే సమయం ఆస న్నమైంది కానీ.. ఇప్పుడు కూడా యంత్ర పరికరాలు అందు తాయో లేదో అర్థకావడం లేదని రైతులు వాపోతున్నారు.

అప్పులు చేసి పనిముట్ల కొనుగోలు..

యంత్రీకరణ నిధులు విడుదల చేయకపోవడంతో రైతులు అప్పులు చేసి వ్యవసాయ పనిముట్ల కొనుగోలు చేస్తున్నారు. గతంలో ఇచ్చిన ప్రతిపాదనలు ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఈ ఏడాది అధికారులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒక్క టార్పాలిన్ కవర్లకు సంబంధించి మాత్రం ప్రతిపాదనలు పంపారు. మిగతా వాటికి సంబం ధించి అసలు ప్రతిపాదనలే పంపలేదు. దీంతో దరఖాస్తుల ఆహ్వానం, రైతుల ఎంపిక ప్రక్రియ నిలిచిపోయింది. ఇదిలా ఉంటే రాయితీ నిధులు రాకపోవడంతో రైతులు బహిరంగ మార్కెట్‌లో తమకు కావాల్సిన పరికరాలను కొనుగోలు చేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో రోటోవేటర్ పూర్తి ధర రూ. 1.30 లక్షలు ఉంది. అలాగే కేజీ వీల్సు రూ. 50వేలు, కల్టివేటర్ రూ.58వేలు. ఫ్లవ్ రూ. 31వేలు ఉన్నాయి. గడ్డిని కట్టలు కట్టే బేలార్ కటింగ్ యంత్రం రూ. 3.5లక్షల వరకు ధర పలుకుతోంది. ఇవన్నీ కూడా సగం ధరకే ఇస్తామని ప్రభుత్వం ఆశపెట్టడంతో రైతులు ఏళ్ల నుంచి వీటి కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే సాయం కోసం ఎదురుచూసి ఇక గత్యంతరం లేక వీటిని సొంతంగానే కొనుగోలు చేస్తున్నారు. మరికొందరు అద్దెకు తెచ్చుకొని తమ వ్యవసాయ పనులుచేసుకుంటున్నారు.



పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మకం మల్లేశం అధ్యక్షతన స్థానిక కెమిస్ట్ భవన్‌లో పద్మశాలి 2023 సంవత్సర క్యాలెండర్‌ను శనివారం రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనా రాయణతో కలసి ఆవిష్కరించారు. అనంతరం పద్మశాలి సంఘం జిల్లా సభ్యులు చింత ప్రభాకర్, ఆర్ సత్యనారాయణలను ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అర్హులైన పద్మశాలి కులస్తులకు, ఖాళీ స్థలం ఉన్నవారికి రూ.3 లక్ష లు మంజూరు చేస్తున్నట్టు వెల్లడించారు. మాజీ ఎమ్మె ల్సీ సత్యనారాయణ మాట్లాడుతూ.. జిల్లా పద్మశాలి సం ఘం అభివృద్ధికి, పద్మశాలి యువతకు చేయూత కోసం కృషి చేస్తాన న్నారు. చంద్రశేకర్, జిల్లా అధ్యక్షులు మక్కం మల్లే శం, విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి హరిహరకిషన్, రామ లక్ష్మి, సత్యం, ఆనంద్, మల్లేశం విశ్వనాథ్, యాదగిరి, రాఘ వులు, మురళీ, పుండరిఖం తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు సిఎస్‌ఆర్ నిధులు అందజేసి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ డాక్టర్ శరత్ పరిశ్రమల ప్రతినిధులను కోరారు. కలెక్టరేట్ సమావే శ మందిరంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డిలతో కలిసి జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులు, సిఎస్‌ఆర్ నిధుల జిల్లా పర్యవేక్షణా కమిటీ సభ్యులతో కలెక్టర్ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని పరిశ్రమల యాజమా న్యాలు కంపెనీస్ యాక్ట్ మేరకు సామాజిక బాధ్యతగా జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులను అందించి సహకరించాల న్నారు. సిఎస్ఆర్ నిధుల వినియోగంలో స్థానికంగా కంపెనీ ఉన్న ప్రాంతానికి, జిల్లాకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఆయా కంపెనీలకు గత ఐదు సంవత్సరాల్లో వచ్చిన ప్రాఫిట్, సిఎస్‌ఆర్ కింద జిల్లాలో, జిల్లా బయట, రాష్ట్రంలో, రాష్ట్రం బయట వెచ్చించిన నిధులకు సంబంధించి సరియైన సమా చారం సంతకంతో కూడిన కాపీలను ఇవ్వాలని సూచిం చారు. టర్న్ ఓవర్ ప్రాఫిట్ లో రెండు శాతం సిఎస్ఆర్ కింద నిధులను జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయాలన్నారు. కంపెనీ యాక్ట్, సిఎస్‌ఆర్ గైడ్‌లైన్స్ విధిగా పాటించాల న్నారు. సి ఎస్ఆర్‌లో ఏ పనులు చేపట్టినా, సమాచారాన్ని జిల్లా అడ్మినిస్ట్రేషన్‌కు తెలియచేసి కలెక్టర్ అప్రూవల్ తీసుకో వాలన్నారు. పరిశ్రమలు ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల అవస రాలను గుర్తించి ఆ మేరకు సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సీఎస్ఆర్ నిధులు సముచిత మార్గంలో వెళ్లాలన్నారు. ఆయా పరిశ్రమల ఆధ్వర్యంలో జరిగిన పనుల వద్ద కంపెనీ పేరుతో సహ బోర్డ్‌ను పెడతా మన్నారు. ప్రభుత్వం కంపెనీలను ప్రోత్సహిస్తున్నదని, సింగిల్ విండో సిస్టం అమలుతో అనుమతులు సునాయా సంగా లభిస్తున్నాయన్నారు. అందరూ సహకరించినప్పుడే జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందన్నారు. క్లస్టర్ అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు స్నేహపూరిత వాతా వరణం లో ముందుకు వెళ్లాలన్నారు. ఏదేని సమస్య ఉన్నట్ల యితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ప్రశాంత్ కుమార్, సిపిఓ మనోహర్, జిల్లాలోని పరిశ్రమల ప్రతినిధులు, కమిటీలోని ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవవేతన చెల్లించాలి



నవతెలంగాణ-హత్నూర

మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన మూడు వేల రూపాయల గౌరవ వేతనం వెంటనే చెల్లించా లని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చింతల్ చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. ఎన్ని ప్రభుత్వాలు మారినా మధ్యాహ్న భోజ కార్మికుల బతుకులు మారడం లేదన్నారు. వెంటనే వారి సమస్యలు పరిష్కరించి స్కాంవెంజర్లను విధుల్లోకి తీసుకో వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలన ు తుంగలో తొక్కుతూ కార్మికులకు అన్యాయం చేయడం సరికాదన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం కాలానికి అను గుణంగా కొత్త చట్టాలను తీసుకువచ్చి కార్మికులకు సరైన వేతన ఒప్పందం చేయాల్సింది పోయి.. ఉన్న చట్టాలనే తీసేయడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కార్మికులకు న్యాయం చేయాల న్నారు. ఈమేరకు ఈనెల 24న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మి, మాధవి, యాద మ్మ మంజుల, మల్లేశం, లలిత తదితరులు పాల్గొన్నారు.

పొలంలో పడి అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

- ఇంటిపెద్ద మరణంతో వీధిన పడ్డ మృతుని కుటుంబం

నవతెలంగాణ-పుల్కల్

ఓ రైతు పొలం వద్ద విద్యుత్ మరమ్మతులు చేసి.. ఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో అనుమానా స్పదంగా పొలంలో పడి ఎలక్ట్రీషియన్ మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని ఈసోజిపేట గ్రామంలో జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈసోజిపేట గ్రామానికి చెందిన రత్నయ్య(32) చిన్నచిన్న ఎలక్ట్రిషన్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే అదే గ్రామానికి చెందిన విశ్వనాథం అనే రైతు బోరుబావి దగ్గర స్టార్టర్ రిపేర్ చేసి తిరిగి ఇంటికి వస్తుండగా.. మార్గమధ్యంలో ఓ పొలంలో అనుమానా స్పదంగా పడి మృతి చెందాడు. స్థానిక రైతులు గమనించి అతడి కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు సమాచారాన్ని అందించారు. పుల్కల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సంగారెడ్డి ప్రభుత్వా స్పత్రికి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. కాగా మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యలకు ప్రభు త్వం సాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



కాంగ్రెస్ పార్టీ హత్నూర మండల నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-హత్నూర

కాంగ్రెస్ పార్టీ హత్నూర మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శనివారం పార్టీ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించగా.. రాష్ట్ర నాయకులు ఆవుల రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్, సోమన్నగారి రవీందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతున్నదన్నారు. కావున ప్రతీ కార్యకర్త ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని పరిష్కార దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కిష్టయ్య, కార్యనిర్వహక అధ్యక్షులుగా సత్యం, కృష్ణ, ఉపాధ్యక్షులుగా నరసింహారెడ్డి, నర్సింలు, భాస్కర్ రెడ్డి, నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా శివరాజ్, మహిపాల్ రెడ్డి, యాదగౌడ్, జగన్ యాదవ్, కార్యదర్శిగా శ్రీకాంత్‌రెడ్డి, నర్సింలు, కృష్ణ గౌడ్, కళ్యాణ్, కుమార్, గోపాల్, శంకరయ్య, వెంకటేష్ గౌడ్ తదితరులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు కిష్టయ్య, మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపునిచ్చినా అమలు చేసి.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

పార్టీలకతీతంగా అభివృద్ధి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నట్టు ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. ఎంపీపీ అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వ హించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. అధి కారులు సమన్వయంతో మండలంలోని సమస్య లన్నీ పరిష్క రించాలన్నారు. జహీరాబాద్ నియోజకవర్గానికి ప్రత్యేక చరిత్ర ఉన్నదని.. ఆ చరిత్రను కాపాడేందుకు అంద రూ కృషి చేయాలన్నారు. కాగా అధికారులు సర్పంచ్‌లపై ఒత్తిడి తీసుకువచ్చి పనులు చేయిస్తే.. బిల్లులు రావట్లేదని దీంతో వారు పనులు ఎలా చేస్తారని ఎంపీపీ గిరిధర్ రెడ్డి ప్రశ్నించారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు చెక్కులకు సంబంధించిన కీ లు వారి దగ్గర ఉంచుకొని.. సర్పంచులకు తెలియకుండా 15 ఫైనాన్స్ నిధులను ఇతర పనులకు విని యోగిస్తున్నారని.. దీంతో తాము ఆడిట్‌లో ఇబ్బందుల పడు తున్నామని సర్పంచులు నరసింహారెడ్డి, పాండురంగారెడ్డి, జగన్మోహన్‌లు నిలదీశారు. తమ అనుమతి లేకుండా రాత్రి 12 గంటలకు డిసెంబర్ నెలలో చెక్కులు ఎలా డ్రా చేస్తారని నిలదీశారు. దీంతో ఎంపీపీ గిరిధర్ రెడ్డి స్పందిస్తూ.. అధి కారుల నిర్లక్ష్యంతో పలువురు సర్పంచులు తమ ప్రాణానికి హాని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని వాపో యారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. సమస్య లను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. అంతేకా కుండా వివిధ శాఖల్లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మండల అభివృధి అధి కారి సుమతి, తహసీల్దార్ స్వామీ, ఎంపీపీ, జడ్పీటిసి, సర్పం చ్‌లు, ఎంపీటీసీ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అవినీతి ప్రభుత్వానికి అంతం తప్పదు

- మాజీ మంత్రి బాబు మోహన్

నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తి అవినీ తిమయంగా తయారైందని.. ఈ అవినీతి ప్రభుత్వానికి అంతం తప్పదని మాజీ మంత్రి బాబు మోహన్ అన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా వర్చువల్ సమావేశాన్ని జోగిపేటలోని వాసవి కల్యాణంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు వివరిస్తామన్నారు. రాష్ట్రంలో కేవలం కేసీఆర్ కుటుంబం బంగారమయంగా మారిందని, ప్రజల బతుకులు మాత్రం దయనీయంగా మిగిలిపోయాయన్నారు. కాళేశ్వరం పేరుతో కోట్లు గడించారని, నీళ్ల మాత్రం అంది ంచలేకపోయారని ఎద్దేవా చేశారు. కేంద్రం నుంచి వస్తున్న నిధులను మళ్లిస్తున్నారన్నారు. నిరుద్యోగులకు ఎన్నికల ముందు నోటిఫికేషన్లు అంటూ హడావిడి చేస్తున్నారని, వాస్తవానికి హామీ ఇచ్చిన మేరకు నియామకాలు చేపట్టలే దని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్పర్సన్ తుల ఉమా,అందోల్ నియోజకవర్గ కన్వీనర్ ఉదయ్ బాబు మోహన్, బిజెపి రాష్ట్ర ఒబిసి మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చంద్రశేఖర్, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్, జగన్నాథం, సుమన్, పట్టణ అధ్యక్షులు సయ్య సాయి, మహిళా అధ్య క్షురాలు మహేశ్వరి, మండల అధ్యక్షులు రాజు, ఆనంద్ శర్మ, అశోక్, సతీష్, సుమన్, పండరి, శేఖర్ పాల్గొన్నారు.



పరిశ్రమల వ్యర్థాలను నివారించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి రోడ్డుపై ఫైబర్ వ్యర్థాలను కాల్చడంతో కాలుష్యం ఏర్పడుతున్నదని.. ఈ వర్థాల కాల్చివేతను నివా రించాలని ఎమ్మెల్యే మాణిక్‌రావుకు శనివారం మాజీ కౌన్సి లర్ రాములు నేత వినతిపత్రం అందజేశారు. అంతేకా కుం డా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి మరి యు మండల ప్రజా పరిషత్ అధికారిణి సుమతిలను కలిసి సద రు పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ మండ లంలో గల పరిశ్రమలోని వ్యర్థ పదార్థాలను వివిధ గ్రామాల శివా రుల్లో పారవేసి తగలబెడుతున్నారన్నారు. ఇలా తగల బెట్టే వివిధ పదార్థాలలో ముఖ్యంగా ఫైబర్ వస్తువులు ఉం టు న్నాయన్నారు. దీంతో వాటినుంచి పొగతో పాటు విప రీతమైన దుర్వాసన వస్తున్నదని వాపోయారు. దీంతో ఇక్కడి ప్రాంతంలో గల సీతాకోకచిలుకలు తుమ్మెదలు, కంది రీగలు తేనీగలు వలస వెళ్లి పంటలు కూడా సరిగా పండడం లేద న్నారు. ఈ వ్యర్థాల బూడిద వర్షం నీళ్లతో కలిసి లోత ట్టుగా ఉన్న వాగులు వంకలు, నదులు, బావుల్లో చేరి నీరు సైతం కలుషితమవుతుందన్నారు. వెంటనే సదరు పరిశ్రమ లపై చర్యలు తీసుకోవాలన్నారు. కాగా ఇందుకు వారు స్పంది స్తూ.. ఇలాంటివి జరగ కుండా చూస్తామని హామీ ఇచ్చారు. కాలుష్య నియం త్రణ అధికారు లకు కూడా తెలియజేసి.. కాలుష్య కారకులపై చర్యలు తీసుకుంటామన్నారు.

కాంప్లెక్స్ షాపుల కేటాయింపు సరైన పద్ధతిలో జరపాలి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన ఇంటి గ్రేటెడ్ కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపుల కేటా యింపు సరైన పద్ధతిలో జరపాలని టీపీసీసీ నాయకులు వై.నరోత్తం అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పురపాలక సంఘం నుంచి ఇటీవలే వెలువడిన బహిరంగ వేలం ప్రకట నలో దుకాణాలకు అద్దెలు సరిగ్గా నిర్ణయించ లేదన్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌కు, ఫస్ట్ ఫ్లోర్‌కు ఒకే విధమైన అద్దె లు నిర్ణయిం చడం ఎంత వరకు సబబు అన్నారు. ఎక్కువ విస్తీర్ణం గల పెద్ద షాపులకు, తక్కువ విస్తీర్ణం గల చిన్న షా పులకు, విస్తీర్ణంలో వ్యత్యాసాలు ఉన్నప్పటికీ.. అన్నింటికి ఒకే ధరను నిర్ణయించడం సరికాదన్నారు.అన్నింటిలో రిజర్వేషన్ల పాటి స్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. దుకాణాల కేటా యింపులో రిజర్వేషన్లు సక్రమంగా పాటించడం లేద న్నారు. నాయీ బ్రాహ్మణులకు, రజకులకు కూడా ధరావత్తు సొమ్ము రూ.50,000 నిర్ణయించడం ఏంటని ప్రశ్నించారు. మొత్తం షాపులు 67 ఉండగా కేవలం 53 షా పులకే వేలం వేయడం చేశారని.. మిగతా 14 షాపులు ఎవరికి ఇచ్చారో చెప్పా లన్నారు. వేలం పాట పూర్తిగా అక్రమ ం గా ఉన్నదని.. కాబ ట్టి ప్రస్తుత వేలం పాటను రద్దు చేయాల న్నారు. ఈ అద్దె ధర లను సక్రమంగా నిర్ణయి ంచి అంద రికి న్యాయం జరిగే విధ ంగా తిరిగి మరో వేలంపాట జరపాలన్నారు. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి, కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, యూసుఫ్, శ్రీకాంత్, షరీఫ్, విఠల్ ఉన్నారు.



నవతెలంగాణ

మెదక్

ఆదివారం 08 జనవరి 2023



సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు తరలిన టీబేస్ నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్

తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని జీఎంఆర్ గార్డెన్‌లో సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు ఈ ఉత్సవాలకు నర్సాపూర్ నుంచి టీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు, సేవా రత్న అవార్డు గ్రహీత రమేష్ నాయక్ ఆధ్వర్యంలో బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం నాయకులు భారీగా తరలి వెళ్లారు అంతకుముందు నర్సాపూర్ పట్టణ సమీపంలోని హైదరాబాద్ వెళ్లే మార్గంలో ఉన్న సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత ఆలయంలో రమేష్ నాయక్, టీబేస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీబేస్ జిల్లా అధ్యక్షులు రామచందర్, టీవీఎస్ నాయకులు గణేష్, చెన్నా శ్రీనివాస్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు శివాజీ నాయక్, రాము నాయక్, సురేష్ నాయక్, రవిలు పాల్గొన్నారు.

మిస్సింగ్ మహిళను గుర్తించిన పోలీసులు



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గత మూడు రోజుల క్రితం పిల్లలతో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయిన వివాహిత మహిళను వర్గల్ మండలం నాచారం వద్ద పోలీసులు పట్టుకున్నారు. మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన మన్నె మహేశ్వరి (28) తన ఇద్దరు పిల్లలు కుమారుడు అఖిల్ (2.5), కూతురు అక్షర (8 నెలల) పిల్లలతో కలిసి గత మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయింది. దాంతో కుటుంబ సభ్యులు మనోహరాబాద్ పోస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో వివాహిత మహిళ మిస్సింగ్ కేసును నమోదు చేసుకున్న ఎస్ఐ సందీప్‌రెడ్డి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం దేవస్థానం వద్ద వివాహిత ఉన్నట్టు గుర్తించిన పోలీసులు మహిళను సురక్షితంగా పట్టుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా మన్నె మహేశ్వరి తన అత్తతో జరిగిన గొడవ కారణంగానే తాను ఇంటి నుంచి వెళ్లిపోయినట్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

వైద్యాధికారి చందూలాల్



నవతెలంగాణ-మెదక్ రూరల్

క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరముందని జిల్లా వైద్యాధికారి చందులాల్ అన్నారు. శనివారం తన ఛాంబర్‌లో క్యాన్సర్‌కు సంబంధించిన ఫ్లిప్ చార్ట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిదశలోనే క్యాన్సర్ వ్యాధిని గుర్తించి పరీక్షలు చేసుకోవడం ద్వారా క్యాన్సర్‌ను నివారించుకోవచ్చని చెప్పారు. మన దేశంలో ప్రతి ఏడు గంటలకు ఒక వ్యక్తి సర్వైకల్ క్యాన్సర్‌తో మరణిస్తున్నారన్నారు. అదేవిధంగా ప్రతి నాలుగు గంటలకు ఒక వ్యక్తి బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడుతూ కేసులు నమోదవుతున్నాయన్నారు. ఓరల్, క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి రకాలపై ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమాలలో సర్వే లైన్స్ ఆఫీసర్ నవీన్, యూనిసెఫ్ కోఆర్డినేటర్ గంగాధర్ గౌడ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నరేన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ జిల్లా నిజాంపేట పట్టణంలో నరేన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆసుపత్రి ఎండి నరేన్ కుమార్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో గల పెద్ద పెద్ద ఆసుపత్రులలో ఉన్న అధునాతన పరికరాలు తమ ఆసుపత్రిలో ఉన్నాయన్నారు. అలాగే గుండె, కంటి, ఊపిరితిత్తుల ఆపరేషన్ లాంటి పెద్ద పెద్ద ఆపరేషన్లకు అవసరమైన ప్రతి పరికరాలు ఆసుపత్రిలో ఉన్నాయని ఆయన తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకంపై ఎలాంటి అవగాహన లేదన్నారు. ఆరోగ్యశ్రీ గురించి ప్రజలకు అవగాహన కూడా కల్పించడం జరుగుతుందన్నారు ఆరోగ్యశ్రీ వలన డబ్బు లేని పేద ప్రజలు ఆరోగ్యశ్రీ కార్డు వల్ల ఉచిత వైద్య సదుపాయం అందుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, నిజాంపేట సర్పంచ్, గ్రామ కార్యదర్శి, ఆసుపత్రి అసిస్టెంట్లు అనసూయ, రాకేష్, స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తి భావన కలిగి ఉండాలి

రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన, భక్తి భావన కలిగి ఉండాలని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఉద్బోధించారు. శనివారం నర్సాపూర్ సమీపంలోని శ్రీ కేతకి భ్రమరాంబికా సహిత మరకత మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన సందర్భంగా ఆలయంలో మాధవానంద సరస్వతీ స్వామి ప్రత్యేక పూజలు చేసి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ నర్సాపూర్‌లో త్వరలో ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ నూతన ఆలయం నిర్మాణం పూర్తయినందున ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు. ప్రముఖులు, పట్టణ ప్రజలు అందరూ పాల్గొని సంతోషాలతో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అంతేగాక మరకత మల్లికార్జున స్వామి ఆలయంలో ఉత్సవాలను కూడా ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఆధ్యాత్మికత చింతన కలిగి భగవంతుని సదా ధ్యానించాలని ఆయన సూచించారు. యాదవ సంఘం సభ్యులు, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ రమణారావు, బ్రాహ్మణ సంఘం నాయకులు మధు, శ్రీ హరి ప్రసాద్ శర్మ, జగదీష్, ఏ శ్రీశైలం యాదవ్, దేవా గౌడ్, జన్మల నర్సింలు పాల్గొన్నారు

శ్రీ కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ బూర నర్సాగౌడ్



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండలపరిధిలోని గొల్లపల్లిలో ఘనంగా జరుగుతున్న శ్రీ కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఉత్సవాలలో శనివారం నల్గొండ మాజీ ఎంపీ బీజేపీ నాయకులు బూర నర్సాగౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మల్లికార్జున స్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయపల్లి గోపి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ గౌడ్, మండల అధ్యక్షులు నర్సింగ్ నాయక్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రేమ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



నవతెలంగాణ-కొల్చారం

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల కేంద్రం కొల్చారం శివారు మెదక్-హైదరాబాద్ జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొల్చారం గ్రామానికి చెందిన చాకలి మల్లేశం (42) గత కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ లోని నిజాంపేటకు బతుకుదెరువు కోసం భార్య పిల్లలతో కలిసి వలస వెళ్ళాడు. అయితే ఇటీవల కొల్చారం గ్రామానికి వచ్చిన ఆయన తిరుగు ప్రయాణం ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ వైపు వెళ్తుండగా కొల్చారం లోతు వాగు ప్రాంతంలో ఎదురుగా వస్తున్న నర్సాపూర్ బీవీఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల కు ప్రైవేట్ బస్సు ఆకస్మాత్తుగా ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన మల్లేశం ను స్థానికులు 108లో చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడికి చేరుకునేసరికీ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని భార్య శ్యామల ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ఐ తారా సింగ్ తెలిపారు. మృతునికి ఇద్దరు కూతుళ్ల ఉన్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-చేగుంట : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్లో శనివారం టీఎస్ యూటీఎఫ్ కాలమానిని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందంతో కలిసి ఆవిష్కరించారు. మండల టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు గుండ్ల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పంజా ప్రవీణ్, జిల్లా కార్యదర్శి మెతుకు పరమేశ్వర్ రెడ్డి, దండబోయిన రాజశేఖర్, మండల కోశాధికారి గొర్రె మల్లికార్జున్, కార్యదర్శి అల్లంపల్లి సిద్ధార్థ పాల్గొన్నారు.

ఎస్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నిజాంపేట : రాష్ట్రోపాధ్యాయ సంఘం నిజాంపేట మండల శాఖ శనివారం ప్రాథమిక పాఠశాల నార్లాపూర్ లో ఎస్ టీయూ నూతన 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా ఎస్టీయు అధ్యక్షులు మెంగర్తి ప్రణీత్ , రామాయంపేట శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఐరేని రవీందర్ గౌడ్, సరాఫ్ ఇంద్రసేనా చారి , నిజాంపేట మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేశపతి మోహన్, స్వామి, కోశాధికారి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, నవీన్ రత్నాకర్, శ్రీకాంత్, పరమేశ్వర్, జాకీర్, వినయ్, మహేష్, శ్రీకాంత్, పరశురాములు, నార్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



కొట్టాలు వేసుకున్న వారికి పట్టా సర్టిఫికెట్ ఇవ్వాలి

- సీఐటీయూ నాయకురాలు బాలమణి

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో కొట్టాలు వేసుకున్న గొల్ల కురుమలకు పట్టా సర్టిఫికెట్లను ఇవ్వాలని సీఐటీయూ నాయకురాలు బాలమణి డిమాండ్ చేశారు. శనివారం కల్వకుంట గ్రామాన్ని ఆమె సందర్శించారు. గొల్ల కురుమలు దాదాపుగా 18 సంవత్సరాల నుంచి ప్రభుత్వ భూమిలో కొట్టాలు వేసుకొని ఉన్నారు. నిజాంపేట డిప్యూటీ తహసీల్దార్ గంగా ప్రసాద్ శుక్రవారం కల్వకుంట గ్రామానికి వచ్చి గొర్ల కొట్టాలను తీసివేయాలని గొల్ల కురుమలను ఆదేశించారని గొల్ల కురుమలు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సీఐటీయూ నాయకురాలు బాలమణి శనివారం గ్రామాన్ని సందర్శించి గొల్ల కురుమల చేత అదే స్థలంలో కొట్టాలను వేయించారు. ఈ సందర్భంగా బాలమణి మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి గొల్ల కురుమలు గొర్ల కొట్టాలను వేసుకున్నారని, డిప్యూటీ తహసీల్దార్ కొట్టాలను తొలగించడం అన్యాయమన్నారు. గొల్ల కురుమల కోసం ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఇట్టి స్థలంలోనే కొట్టాలను వేసుకోమని గతంలో గొల్ల కురుమలకు సూచించారన్నారు. ఈ స్థలంలో పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని, లేని ఎడల ఎన్ని ఉద్యమాలైనా చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ విషయంపై డిప్యూటీ తహసీల్దార్ గంగా ప్రసాద్ వివరణ కోరగా ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైనందున అట్టి స్థలంలో గ్రామానికి సంబంధించిన ఇతర కార్యక్రమాలకు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం కేటాయించిన స్థలం కాబట్టి అట్టి స్థలాన్ని ఎవరైనా కబ్జా చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బాస ఎల్లయ్య కొమురయ్య రాజయ్య, మల్లయ్య, గుర్రం, మల్లయ్య, నారాయణ, ఎల్లయ్య, కొమురయ్య, పెద్దఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆపరేటర్లపై అధికారుల వేధింపులు ఆపాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి
- సబ్ స్టేషన్ ఎదుట ఆపరేటర్ల ధర్నా



నవతెలంగాణ-నర్సాపూర్

సబ్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఆపరేటర్లపై విద్యుత్ అధికారుల వేధింపులు ఆపాలని సీఐటీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నర్సాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల సబ్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఆపరేటర్లపై వేధింపులు ఆపాలని టీఎస్‌యూఈఈయూ, సీఐటీయూ ఆధ్వర్యంలో నర్సాపూర్‌లోని సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ పరిధిలోని సబ్ స్టేషన్లలో పనిచేస్తున్న అపరేటర్లపై విద్యుత్ అధికారుల వేధింపులు రోజు రోజుకు ఎక్కువవుతున్నాయని మండిపడ్డారు. గ్రామాలలోని లైన్‌మెన్‌లు చేయాల్సిన పనులను ఆపరేటర్ల చేత చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు ఆపరేటర్లను ఏదో ఒక కారణంతో అధికారులు వేధించడం సరైన పద్ధతి కాదన్నారు. సబ్ స్టేషన్‌లలో నాల్గవ అపరేటర్‌ను నియమించాలని కోరారు. అదనపు పని భారాన్ని తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఇకనైనా పనిభారం, వేధింపులు ఆపకుంట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, టీఎస్‌యూఈఈయూ-సీఐటీయూ ఆపరేటర్లు సురేష్, శ్రీను, దశరథ, మల్లేష్, రాములు, నాగరాజ్, తిరుపతి, సరేష్ పాల్గొన్నారు.

230వ రోజుకు చేరిన నిరుపేదల ఆందోళన



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

డబుల్ బెడ్‌రూం పంపిణీలో నిరుపేదలకు అన్యాయం చేసి ధనికులకు అందజేశారనే డిమాండ్‌తో పేదలు చేపట్టిన ఆందోళన 230వ రోజుకు చేరుకుంది. సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న మనోహరాబాద్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం 72 డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేసింది. అనంతరం డబుల్ ఇండ్ల నిర్మాణం పూర్తి కావడంతో అధికారులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కాగా మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు కూడా నిరుపేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూంలలో ప్రాధాన్యత కల్పిస్తామని అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం 72 ఇండ్లలో 40 ఇండ్లను బాధితులకు కేటాయించగా మిగిలిన 32 ఇండ్లను పేదలకు కేటాయిస్తూ లక్కీ డ్రాలో ఎంపికచేశారు. దాంతో నిరుపేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లలో ధనికులైన వారికి కేటాయించి అసలైన నిరుపేదలకు అన్యాయం చేశారంటూ నిరుపేదలు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. అప్పట్లో చేపట్టిన ఆందోళన కార్యక్రమం ఆదివారాలు, సెలవు దినాలలో కూడా నిరుపేదలు ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతూ నిరసనను తెలుపుతున్నారు. సుమారు 230 రోజులుగా పేదలు ఆందోళన చేపడుతున్నా కనీసం అధికారులుకాని, నాయకులుకాని వారిని పట్టించుకున్న పాపాన పోవడం లేదని పేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తమ ఆందోళనను గుర్తించి డబుల్ బెడ్‌రూంలను అసలైన నిరుపేదలకు కేటాయించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- ఎంపీ అరవింద్‌కు వినతిపత్రం



నవతెలంగాణ-మెదక్ రూరల్

తెలంగాణ ప్రాంత టీపీయూఎస్ ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ఎంపీ ధర్మపురి అరవింద్‌కు వినతిపత్రం అందజేశారు. మెదక్ పర్యటనలో ఉన్న ఎంపీ అరవింద్‌కు ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. తపస్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం ఎంపీకి అన్ని సమస్యలను వివరంగా తెలియ జేసి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సమస్యలన్నీ సావధానంగా విన్న ఎంపీ జి.ఓ.317 సవరించడానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. అలాగే అన్ని సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి, తమ పార్టీ అధికారంలోకి వచ్చాకా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ,జిల్లా భాద్యులు భాస్కర్,రామారావు,మల్లారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ , రాజు, రఘు షా, సురేష్,వెంకటరెడ్డి, వినోద్ తదితరులు పాల్గోన్నారు.

మార్కెట్ ప్రారంభానికి సిద్ధం చేయాలి


- అదనపు కలెక్టర్ రమేశ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తూప్రాన్ పట్టణ పరిధిలోని అల్లాపూర్ శివారులో నిర్మిస్తున్న వ్యవసాయ మార్కెట్ పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంచేయాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ ఆదేశించారు. గతంలో తూప్రాన్, మనోహరాబాద్ మండలాలు వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉండేవి. కాగా సీఎం కేసీఆర్ తూప్రాన్, మనోహరాబాద్ మంలాలను వేరు చేసి రెండు మండలాలను కలిపి వ్యవసాయ మార్కెట్‌ను మంజూరు చేశారు. దాంతో తూప్రాన్ మండలం అల్లాపూర్ శివారులో టోల్ ప్లాజా వద్ద వ్యవసాయ మార్కెట్‌ను నిర్మాణం చేపట్టారు. కాగా ఈ నెల 9న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావ్ చేతుల మీదుగా ప్రారంభం చేయనున్నారు. దాంతో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ వ్యవసాయ మార్కెట్ పనులను శనివారం పరిశీలించారు. మంత్రి హరీశ్‌రావ్ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించనున్నామని, వెంటనే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో శ్యాంప్రకాష్, మార్కెటింగ్ శాఖ డీఈ మాధవరెడ్డి, తహశీల్దార్ జ్ఞానజ్యోతి, మార్కెటింగ్ శాఖ ఇంచార్జ్ సెక్రటరి ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

బీజేపీ బలోపేతం కోసం బూత్ కమిటీ సభ్యులకు అవగాహన



నవతెలంగాణ-నర్సాపూర్

భారతీయ జనతా పార్టీ గ్రామ గ్రామాన బలోపేతం చేయడం కోసం బూత్ కమిటీల సభ్యులు అవగాహన కలిగి ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగయపల్లి గోపి, నర్సాపూర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వల్దాస్ మల్లేష్ గౌడ్‌లు అన్నారు. శనివారం నర్సాపూర్‌లోని సాయి కృష్ణ గార్డెన్‌లో బూత్ కమిటీల సభ్యుల అవగాహన సమావేశ వర్చువల్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ వర్చువల్ మీటింగ్ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇచ్చిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా స్క్రీన్ పైన బూత్ కమిటీ సభ్యులు తిలకించారు. ఈ సందర్భంగా హాజరైన బీజేపీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ గతంలో నర్సాపూర్ నియోజకవర్గంలో బీజేపీ అంతంత మాత్రంగానే ఉండేదని, ప్రస్తుతం బీజేపీ క్రమక్రమంగా గ్రామాలు, పట్టణాల్లో బలోపేతమైందన్నారు. గ్రామాల్లో శక్తి కేంద్ర ఇన్చార్జిల ద్వారా బూత్ కమిటీలను ఏర్పాటు చేసి బీజేపీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలను కమిటీ సభ్యులు ముందుండి పార్టీని ముందుకు నడిపించి రానున్న ఎన్నికల్లో కాషాయపు జెండాను ఎగరవేయడం కోసం అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి గంగారెడ్డి, నాయకులు సంఘసాని సురేష్, రఘువీరారెడ్డి, పాప గారి రమేష్ గౌడ్, బుచ్చేష్ యాదవ్, పాప గారు చిన్న రమేష్ గౌడ్, రాజేందర్, మండల అధ్యక్షుడు నరసింహారావు నాయక్, పట్టణ అధ్యక్షుడు అంజి గౌడ్, ఎర్రగుళ్ల రమేష్ యాదవ్, సంజీవ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవో ఆవరణలోని అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలి

- లక్ష్మాపూర్ ఎంపీటీసీ నాగుల డిమాండ్

నవతెలంగాణ-రామాయంపేట

రామాయంపేట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అక్రమంగా నిర్మించిన దుకాణాలను వెంటనే కూల్చివేయాలని లక్ష్మాపూర్ ఎంపీటీసీ సభ్యులు మల్లన్నగారి నాగులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన సమస్యను ఎంపీడీవో ఉమాదేవి దృష్టికి తీసుకెళ్లారు. దుకాణాలు నిర్మాణం కొనసాగుతుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. ఇందులో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయని నాగులు ఆరోపించారు. అక్రమంగా నిర్మించిన షట్టర్లను వెంటనే కూల్చివేయకపోతే ప్రజల్లోకి తప్పుడు సంకేతం వెళ్తుందన్నారు. రాత్రివేళ పనులు జరిగినందున నిర్మాణం విషయం తనకు తెలియలేదని ఎంపీడీవో ఉమాదేవి తెలిపారు. ఈ నెల 10న జరిగే ఎంపీపీ సమావేశంలో ఈ విషయంలో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఏదేమైనా అక్రమ నిర్మాణాల విషయమై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

మహిళ వృద్ధులు మహిళా సంఘాలలో చేరాలి



నవతెలంగాణ-నిజాంపేట

వృద్ధ మహిళా సంఘాలు వృద్ధ మహిళలకు ఎంతగానో దోహద పడుతాయని ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు అన్నారు. డీఆర్‌డీఏ, సెర్ప్ ద్వారా మండలంలో సంఘాలలో లేని మహిళలను సంఘాలలో చేర్పించుట, 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులను కూడా సంఘాలలో చేర్పించుటలో భాగంగా శనివారం నస్కల్ గ్రామంలో వృద్ధ సంఘాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిద్ధరాములు మాట్లాడుతూ సంఘాలలో లేని 18 నుంచి 59 సంవత్సరాల లోపు మహిళలు కూడా మహిళా సంఘాలలో చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దేశెట్టి సిద్దరా ములు, జిల్లా డిపిఎం సురేష్ కుమార్, మండల ఎపిఎం వెంకట స్వామి, సీసీ స్వరూప, వీఓఏలు నాగరాణి, రేణుక, వృద్ధులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా మంగళి లింగం



నవతెలంగాణ-కొల్చారం

కొల్చారం మండల బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఎనగండ్ల గ్రామానికి చెందిన మంగలి, ఉపాధ్యక్షునిగా చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన పెద్దన్నగారి మధు గౌడ్ ను ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు పాపగారి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం నర్సాపూర్ లో నిర్వహించిన బీజేపీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ మండల అధ్యక్షులు దయాకర్ గౌడ్, నాయకులు కోరంపల్లి సురేష్, గిరి, రాజు, మహేశ్, హరీష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల పరిధిలో 33 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఇంచార్జి ఏఈ స్వామి తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని నందిగామ, రాయలపూర్, నస్కల్, రాంపూర్, నగరం, నందగోకులం, నిజాంపేట్, చల్మెడ, గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ అధికారులతో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఘనంగా ముగిసిన మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు

అంగరంగ వైభవంగా రథోత్సవం



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఉన్న శ్రీ మరకత భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ముగిశాయి జాతర ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు శనివారం తెల్లవారుజామున రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణ దాత వల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ నాలుగు రోజులపాటు మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు జరిగాయనరు ఈ జాతర ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు

ప్రభుత్వ వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

ఎంపీపీ శేరి నారాయణరెడ్డి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ప్రభుత్వ వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని హవేలి ఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని సర్దన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆయన పరిశీలించారు. అనంతరం సర్దన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి సమావేశం నిర్వహించారు. అనంతరం వైద్య సిబ్బంది ఎంపీపీ శేరి నారాయణరెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి ఎంతో కృషి చేస్తుందని,ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సమస్యలను డాక్టర్ వినయ్ సుశీల్ ఎంపీపీ నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా 20 రోజులు సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మండల వైద్యాధికారి వినయ్ సుశీల్, వైస్ ఎంపీపీ రాధాకృష్ణ యాదవ్, సర్పంచ్ లు సుభాష్, సవిత శ్రీకాంత్, సూపర్వైజర్లు మదన్మోహన్, రమేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలి

గురుకుల సొసైటీ ప్రణాళిక విభాగం డిప్యూటీ సెక్రటరీ బాలరాజు



నవతెలంగాణ-నర్సాపూర్ : జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలని గిరిజన సంక్షేమ గురుకుల సొసైటీ ప్రణాళిక విభాగం డిప్యూటీ సెక్రటరీ బాలరాజు అన్నారు. ఈ నెల 9న నిర్మల్ జిల్లా భూపాలపల్లిలో జరిగే సీనియర్ సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో మెదక్ జిల్లా తరఫున ఆడేందుకు శనివారం నర్సాపూర్ పట్టణంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు 40 మంది పురుషులు, 35 మంది మహిళలు పాల్గొనగా, రాష్ట్రస్థాయి పోటీలకు 19 మందితో పురుషుల జట్టు, 19 మందితో మహిళల జట్టును ఎంపిక చేశారు. క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయిలో ఆడించడం జరుగుతుందని జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బిక్షమయ్య, గిరిజన సంక్షేమ గురుకుల ప్రాంతీయ క్రీడా కోఆర్డినేటర్ శ్రీమతి సుజాత, అసోసియేషన్ ఉపాధ్యక్షులు అజయ్ కుమార్ గౌడ్, కోశాధికారి గోవర్ధన్ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు క్రీడాకారులు ఉన్నారు.



వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్



నవ తెలంగాణ-గజ్వేల్

తిరుపతి వేంకటేశ్వరస్వామిని శనివారం టీటీడీ బోర్డు సభ్యులు మురంశెట్టి రాములు గుప్తతో కలిసి గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతో సీఎం కేసీఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో పేద సంక్షేమానికి అంకితమవ్వాలని మొక్కినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ స్థాపించిన భారత రాష్ట్ర సమితి చక్కటి ఫలితాలు సాధించాలని, దేశ ప్రజల ఆకాంక్ష మేరకు ఇక్కడి ప్రజా సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా విస్తరింపజేయాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. గజ్వేల్ ప్రజలు బాగుండాలని మున్సిపల్ అభివద్ధి శరవేగంగా జరగాలని, ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో సుఖశాంతులతో ఉండాలని, స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. నాచగిరి ఆలయ కమిటీ సభ్యులు నంగునూరి సత్యనారాయణ గుప్త, ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, పద్మ రావు, ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు గోపాలస్వామి డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రవాణా సంఘర్షణ యాత్ర వాల్ పోస్టర్‌ను ఆయన శనివారం సిద్దిపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి మూడవ తేదీన సంఘర్షణ యాత్ర ఖమ్మం జిల్లాలో ప్రారంభమైందని తెలిపారు. జనవరి 10వ తేదీన సిద్దిపేటకు యాత్ర చేరుకుంటుందని 11వ తేదీన సంగారెడ్డిలో ముగింపు సభ ఉంటుందని తెలిపారు. వాల్‌పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, నాయకులు భాస్కర్, సుదర్శన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో పర్యటించిన ఆస్కి బృందం

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రజల జీవన విధానం మెరుగుపరుచుటలో భాగంగా మార్కెట్‌లలో ఉండాల్సిన మౌలిక సదుపాయాలు మెరుగుపరుచుటకు తగు సలహాలు, సూచనలు ఇవ్వడానికి అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి) నలుగురు సభ్యుల బృందం సిద్దిపేటకులో పర్యటించినట్లు మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి తెలిపారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్‌లు, వాటర్ బాడీస్, గ్రీన్ స్పేసెస్, టూరిస్ట్ ప్రాంతాలు పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, ఆస్కి బృంద సభ్యులు నేహల్ రెడ్డి, సంస్కృత, దీప , సానిటరీ ఇన్స్పెక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవ తెలంగాణ-మిరుదొడ్డి



మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి దుబ్బాక నియోజకవర్గ ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు ముదిరాజ్ సంఘ నాయకులు మిరుదొడ్డిలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో దుబ్బాక, చేగుంట రెడ్డి పల్లి సొసైటీ చైర్మన్‌లు షేర్ల కైలాసం, మ్యాకల పరమేశ్వర్ దుబ్బాక దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు జ్యోతి కృష్ణ, ఇప్ప లక్ష్మీ దయాకర్, సర్పంచులు తుమ్మల బాలరాజు, రాములు, సత్యనారాయణ ఎంపీటీసీలు వేల్పుల స్వామి, సుతారి నరసింహులు, తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉశ్లేంగ సాయి కుమార్, నాయకులు రాధాకష్ణ,మిరుదొడ్డి మాజీ ఎంపీటీసీ గొట్టం బైరయ్య, ముదిరాజ్ సంఘ నాయకులు అయిల విద్యాసాగర్,రాధ కిషన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

భూలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ సేవల అభినందనీయం

నవతెలంగాణ-నంగునూరు



ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు గొప్పవని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి అన్నారు. మండల స్థాయిలో జరిగిన టీఎల్ఎం మేళాలో భూలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఉపాధ్యాయుడు శనిగరం కనకయ్యను మండల విద్యాధికారి దేశి రెడ్డి, ఎఫ్.ఎల్. ఎన్ నోడల్ అధికారి ప్రభాకర్ రావు ఘనంగా సన్మానించారు. 13 సంవత్సరాల నుండి మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, టై బెల్టులు, ఐడెంటి కార్డులు, ఆంగ్ల మధ్యమ పుస్తకాలు, మండలంలోని నిరుపేద వధూవరుల పెళ్లిళ్లకు, బియ్యము గతంలో కరోనా పేషెంట్లకు నిత్యవసరాల సరుకులు ట్రస్టు ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన టీఎల్ఎం కూడా ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉండి తన భార్యకు గుర్తుగా పేద పిల్లల చదువుకునే ప్రభుత్వ పాఠశాలకు తన వంతు సాయం అందించడం అభినందనీయమన్నారు. ఇప్పటివరకు మండలంలోని 26 ప్రభుత్వ పాఠశాలలకు సహాయం అందించారు. ఇకముందు కూడా భూలక్ష్మి మెమోరియల్ ట్రస్టు ద్వారా పేదలకు, నిరుపేద విద్యార్థులకు తన వంతు సాయం అందిస్తానని భూలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ శనిగరం కనకయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నర్మెట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. యాదగిరి, ఎనగందుల మనీష్ కుమార్, దేవులపల్లి నరసయ్య, ఉపాధ్యాయులు కోదండ రామ శర్మ, సంగు రామకృష్ణ, జయపాల్ యాదవ్, ఆర్పీ నాగయ్యలు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఆడిటోరియం నిర్మిస్తే ఆమరణ దీక్ష చేస్తాం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని గవర్నమెంట్ హై స్కూల్ మైదానంలో ఆడిటోరియం నిర్మించాలని అనుకుంటే పూర్వ విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకొని తీరుతామని, ఆమరణ దీక్షకు సిద్ధమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మార్క సతీష్ గౌడ్ హెచ్చరించారు. శనివారం పట్టణంలోని మెదక్ రోడ్డులో గల గవర్నమెంట్ హైస్కూల్‌లో ఆడిటోరియం నిర్మించవద్దంటూ ప్రిన్సిపల్‌కు పూర్వ విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాల్సిన కలెక్టరేట్ కార్యాలయాన్ని తరలించి తీవ్ర అన్యాయం చేశారన్నారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన కార్యాలయాలను పట్టణ శివారుకు తరలించి, దేనికి పనికిరాని ఆడిటోరియాన్ని మాత్రం పట్టణంలో కడతామన్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఎన్‌సీసీ విద్యార్థులకు, ఆడుకునేందుకు, పరేడ్ నిర్వహించుకునేందుకు మైదానం సరిపోవడం లేదన్నారు. పట్టణంలో ఆడిటోరియాన్ని నిర్మించాలనుకుంటే ఏదైనా ప్రైవేట్ స్థలం కొనుగోలు చేసి నిర్మించుకోవాలన్నారు. ఈ విషయాన్ని విద్యా శాఖ మంత్రి సబిత ఇంద్ర రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగింతవరకు పోరాడుతామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆడిటోరియం నిర్మాణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేకపోతే పూర్వ విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమరణ దీక్ష కూడా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షులు ఫయాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు గయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల్లో వ్యాధుల నివారణకు మందుల పంపిణీ



నవతెలంగాణ-న్యాల్‌కల్

పశువులు వ్యాధుల బారిన పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నదని.. దీన్ని పశుపోషకులు, రైతులు సద్వినియోగం చేసుకో వాలని హద్నూర్ సర్పంచ్ వీరమని రాజ్‌కుమార్ అన్నారు.శనివారం హద్నూర్ పశువుల ఆసుపత్రి ఉపకేంద్రంలో గాలికుంటు, ఇతర వ్యాధుల నివారణకు మం దులు పంపిణీ చేశారు. పశువుల డాక్టర్ అజింక్య, వైద్య సిబ్బంది రాజయ్య ఉన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్, ముంగి, మిర్జాపూర్ (బి) సబ్ స్టేషన్ల పరిధిలో గల గ్రామాల్లో నేడు(ఆదివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ అశ్విని తెలిపారు. ఉదయం 10:30 నుండి 4 .30 గంటల వరకు విద్యుత్ నిలిపివేత ఉంటుందన్నారు. 33 కెవి ఫీడర్‌ల విద్యుత్ మరమ్మత్తులు చేయనుండడంతో అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారులు, మండల ప్రజలు గమనించి సహకరించాలన్నారు.

కంటి వెలుగు కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి





నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించి సిద్దిపేట అర్బన్, రూరల్ మండలాల గ్రామాల్లో ఈ నెల 18 నుంచి జూన్ వరకు వరకు కంటి వెలుగు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రూరల్ ఎంపీపీ శ్రీదేవి, ఎంపీడీవో సమ్మిరెడ్డి తెలిపారు. శనివారం సిద్దిపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కంటి వెలుగు అవగాహన సదస్సు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామాల్లో అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాలని ప్రజాప్రతినిధులకు, గ్రామస్థాయి అధికారులకు సూచించారు. 18 సంవత్సరాల పైబడిన వారందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకోవాలని తెలిపారు. కంటికి సంబంధించి అన్ని రకాల పరీక్షలు చేసి అవసరమైతే పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. కాగా కంటి వెలుగు అవగాహన సదస్సు కార్యక్రమానికి అర్బన్ జెడ్పీటీసీతోపాటు, సగానికిపైగా ప్రజాప్రతినిధులు డుమ్మా కొట్టారు. కార్యక్రమంలో రూరల్ జెడ్పీటీసీ శ్రీహరి గౌడ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలుపాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో అందరిని భాగస్వామ్యం చేయాలని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వినోద్ బాబ్జీ ప్రజాప్రతినిధులకు,ఆరోగ్య కేంద్రం సిబ్బందికి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రభుత్వం ఈ నెల 18వ తేది నుంచి చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగుపై ప్రజాప్రతినిధులకు, ఆరోగ్య కేంద్రం సిబ్బందికి వినోద్ బాబ్జీ అవగాహన కల్పించారు. ప్రజాప్రతినిధులు ప్రజలను కంటి వెలుగు కార్యక్రమంలో పూర్తి స్థాయిలో భాగాస్వామ్యం చేయడమే ప్రధానమని వినోద్ బాబ్జీ తెలిపారు. ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఎఎంసీ చైర్మన్ రాజయ్య, ఎంపీడీఓ రాము, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, యునాని వైద్యాధికారిణి నషీమ్ ఉన్నీషా తహసీన్, అయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎఎస్ఎంలుపాల్గొన్నారు.

ఇండ్ల చుట్టూ తవ్వకాలు.. అండర్ డ్రైనేజీ కష్టాలు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అండర్ డ్రైనేజీ పనులు శరవేగంగా జరగకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అండర్ డ్రైనేజీ పైప్ లైన్లు వేసినప్పటికీ ఇంటి కలెక్షన్లు చాలా చోట్ల ఇవ్వలేకపోయారు. దీనికి సిబ్బంది, మెటీరియల్ కొరత ఉన్నట్లు సమాచారం. మున్సిపల్ పరిధిలోని ఇంటి కలెక్షన్ ఇస్తామని ఇంటి చుట్టూ తవ్వి పెట్టడం వల్ల ప్రజల రాకపోకలకు, ఇంటి నుండి బయట రావడానికి లోపలికి పోవడానికి పెద్ద కంకర రాళ్ల మాదిరిగా సిమెంట్ రోడ్లు తవ్వి వదిలేశారు. సిమెంట్ రోడ్లు తవ్వి వదిలేయడంతో కాళ్లకు తాగి స్వల్ప గాయాలవుతున్నాయి. సంబంధిత కాంట్రాక్టర్ దృష్టికి చాలా సార్లు తీసుకపోయినట్లు స్థానిక కౌన్సిలర్లు పేర్కొంటున్నారు. వార్డు ప్రజలు కౌన్సిల్ సభ్యుల వద్దకు వచ్చి ఇంటి కలెక్షన్లు ఇవ్వరా అని ప్రశ్నిస్తున్నట్లు అంటున్నారు. అండర్ డ్రైనేజీ పనులు పూర్తి కావస్తున్న 11, 12వ వార్డులలో ఈ సమస్య బాగా ఉందని వార్డుల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే ఇంటి కలెక్షన్ ఇవ్వాలని వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇంటి కలెక్షన్ పూర్తి చేసుకుని కొన్ని చోట్ల సీసీ రోడ్లు, మురికి కాలువ నిర్మాణ పనులు సాగుతున్నాయని అంటున్నారు. నీళ్ల బిందెలు తీసుకొని వెళ్తుండగా సిమెంట్ రాళ్లు కాళ్లకు తగులుతున్నాయని మహిళలు ఆవేదన చెందుతున్నారు. మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో అండర్ డ్రైనేజీ పనుల ప్రభుత్వం తొలి దశలో 95 కోట్లను విడుదల చేసింది. గజ్వేల్, ప్రజ్ఞాపూర్ పట్టణాల్లో అండర్ డ్రైనేజీ పనులు 70 శాతం పూర్తి చేసినప్పటికీ మరో 30 శాతం పనులకు నిధుల కొరత ఏర్పడింది. మరో 45 కోట్లు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మిగతా నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత కాంట్రాక్టర్‌ను నవతెలంగాణ సంప్రదించడానికి ప్రయత్నం చేసినా అందుబాటులో లేరు.

ప్రతి పేదవాడికి ఇల్లు: ఎమ్మెల్సీ

నవతెలంగాణ-గజ్వేల్



అవినీతికి తావు లేకుండా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని, దీన్ని దేశవ్యాప్తంగా అమలు చేసేందుకే భారత రాష్ట్ర సమితి పార్టీ స్థాపించారని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం గజ్వేల్ సమీకృత భవనంలో గజ్వేల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లోని గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్దిదారుల వద్ద నయా పైసా వసూలు చేయకూడదని, వారు ఎలాంటి ఖర్చు చేయకుండా ఇల్లు నిర్మించి ఇస్తున్నామని చెప్పారు. అవినీతి రహిత పాలన కేసీఆర్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కొండపాక మండలంలోని అంకిరెడ్డిపల్లి 20 , విశ్వనాధ్ పల్లి 50, జగదేవ్పూర్ మండలంలోని తిగుల్ 27 గ్రామాలకు చెందిన 97 మంది అర్హులైన నిరుపేద లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. పేదోడి సొంతింటి కల సాకారం అయిందన్నారు. 70 సంవత్సరాలలో కాంగ్రెస్, టీడీపీ, జనతా ప్రభుత్వాలు ఒక్కరి కూడా ఇల్లు ఇవ్వలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత లంచాలకు, అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్దిదారులకు, ప్రజలకు ప్రభుత్వ ఫలాలు పొందుతున్నారన్నారు. ఇదే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ నిర్మాణం చేస్తున్నామన్నారు. దేశంలో ఇల్లు లేని పేదవారు ఉండకూడదని ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమన్నారు. సొంత జాగాలో ఇల్లు కట్టుకునేందుకు రూ.మూడు లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వైద్యం, సాగు నీరు, తాగు నీరు, విద్యుత్ సంక్షేమ రంగాల్లో భారతదేశానికి తెలంగాణ తలమానికంగా నిలిచిందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్ష్మీరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గజ్వేల్ ప్రత్యేక గాధ అధికారి ముత్యం రెడ్డి, ఆర్డీఓ విజయేందర్ రెడ్డి, ఎంపీపీలు రాగల సుగుణ దుర్గయ్య, బాలేశం, జెడ్పిటిసి వంటేరు సుధాకర్ రెడ్డి, తెలంగాణ స్టేట్ రైతు కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్, జగదేవ్పూర్ పాక్స్ చైర్మన్ అలేటి ఇంద్రా సేన రెడ్డి, ములుగు ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వనిగట్ల శ్రీనివాస్ గౌడ్, అయా గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసి లు ,కోప్షన్ మెంబర్లు, ,అధికారులు లబ్దిదారులు తదితులున్నారు.

బస్‌బేల ఏర్పాటుకు రూ.6.37 కోట్లు మంజూరు

నవతెలంగాణ- గజ్వేల్

నవతెలంగాణ స్పందన

గజ్వేల్‌లో బస్‌బేలు నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం శనివారం రూ.6 కోట్ల 37 లక్షలు మంజూరు చేసింది. ఈ విషయాన్ని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి ప్రకటించారు. ఈ నెల 5న నవ తెలంగాణ దినపత్రికలో గజ్వేల్, ప్రజ్ఞాపూర్ బస్టాండ్‌పై ప్రత్యేక కథనాన్ని రాత్రి అయితే బతుకు బస్టాండ్ అనే శీర్షికతో కథనాన్ని ప్రచురించింది. సోషల్ మీడియాలో స్థానికులు నవతెలంగాణ కథనాన్ని వైరల్ చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ప్రజల చిరకాల వాంచ మోడల్ బస్‌బే కోసం ప్రభుత్వం రూ.6.37 కోట్లు మంజూరు చేసిందని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. శనివారం సీఎం మినీ క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషితో గజ్వేల్‌లో బస్సు బే నిర్మాణం కోసం రూ.2 కోట్ల 56 లక్షలు, ప్రజ్ఞాపూర్‌లో బస్టాండ్ నిర్మాణం కోసం రూ.3 కోట్ల 81 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. ఎన్నో రోజులుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణాల్లో ప్రయాణికుల కోసం మెడల్ బస్టాండ్ నిర్మించాలని విజ్ఞప్తి ఉన్నప్పటికీ సమీకత మార్కెట్ నిర్మాణం వల్ల ఇప్పటివరకు నోచుకోలేకపోయింది. గతంలోనే 12 ప్లాట్ఫారాలతో నిర్మించిన కొత్త బస్టాండ్ ను కూల్చివేసి మార్కెట్ నిర్మాణం పూర్తి చేసి క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం నిధులు మంజూరు కావడంతో పునర్నిర్మానాలు నోచుకుంటుందని గజ్వేల్ ప్రజలు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా సంఘాలు, వ్యాపారులు నవ తెలంగాణకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామీణ క్రీడాకారులను గుర్తించేందుకు టోర్నమెంట్లు దోహదం: ఎంపీ



నవ తెలంగాణ-మిరుదొడ్డి

గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించేందుకు టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో మిరుదొడ్డి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను శనివారం ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి క్రికెట్ ఆడుతూ ఉత్సాహాన్ని నింపారు. క్రీడాకారులు ఉన్న నైపుణ్యాన్ని గుర్తించేందుకు నియోజకవర్గం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు టోర్నమెంట్లో పాల్గొని ప్రతిభను కనబరచాలని సూచించారు. దుబ్బాక నియోజకవర్గంలో ఉన్న యువత చదువుతోపాటు క్రీడా రంగాల్లో రాణించాలన్నారు. మదుడి క్రికెట్ అసోసియేషన్ వారు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పెడతామని తెలుపగానే వారికి సహకారాన్ని అందించడం జరిగిందన్నారు. క్రీడాకారులకు టీ షర్టులతోపాటు గెలుపొందిన జట్టుకు రూ.30 వేలు, రన్నర్ ఆఫ్ కు రూ.20 వేలు అందిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర చారి, డిసిసి జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య, జెడ్పీటీసీ లక్ష్మీ లింగం, తోట కమలాకర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు తుమ్మల బాలరాజు సిద్ది భారతి భూపతి గౌడ్, బాల నరసింహులు, కిష్టయ్య, ఎంపీటీసీలు, యువజన నాయకుడు చార్వాక కుమార్, ఐలయ్య ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి బ్యాటరీ ట్రై సైకిల్ అందజేత



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

మండల పరిధిలోని ఇర్కోడ్ గ్రామానికి చెందిన జంగం రాజు (22) కు ప్రభుత్వ సహకారంతో మంజూరైన బ్యాటరీ ట్రై సైకిల్‌ను సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి శనివారం అందజేసారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న మహంకాళమ్మ ఆలయ నిర్మాణ పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాబు, ఉప సర్పంచ్ స్వామి, పంచాయతీ కార్యదర్శి జీవన్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సింగరాళ్ల మల్లన్న జాతరకు ఏర్పాట్లు

నవతెలంగాణ-తొగుట



తరతరాల చరిత్ర కలిగిన శ్రీ సింగరాళ్ల మల్లన్న జాతర ఆదివారం నిర్వహించనున్నా రు. మండలంలోని జప్తి లింగారెడ్డి పల్లి సమీపంలో ఉన్న మల్లన్న ఆలయానికి గొప్ప చరిత్ర ఉంది. ప్రతి సంవత్సరం జనవరి నెలలో వచ్చే సంక్రాంతి పండుగకు ముందు ఆదివారం సింగరాళ్ల మల్లన్న జాతర నిర్వహిస్తారు. బోనాలు, ఎడ్ల బండ్లను ఊరేగిస్తారు. ఆలయానికి రాతి గడప ఉండడం, ఆలయం వెనుకాల ఈశాన్యంలో గుండం ఉంది. ఆలయం కింది భాగం నుంచి గుండంలోకి నిరంతరం నీరు రావడం ఎంతో గొప్ప విషయమని పెద్దలు చెబుతారు. ఈ గుండంలో నీళ్ల తాగడం వల్ల సంతానము లేనివారికి సంతానం కలుగుతుందని, నిష్టతో మొక్కిన వారికి కోరికలు తీరుతాయని నమ్మకం. గ్రామ ప్రజలు వారం రోజుల వరకు మద్యం సేవించ కుండా, మాంసాహారం తినకుండా నిష్టతో పూజలు నిర్వహిస్తారు. ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. సంక్రాంతి మొదలుకొని మహా శివరాత్రి వరకు ప్రతి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకుంటారు. భక్తుల సౌకర్యార్థం నాలుగు రూములు నిర్మాణం చేశారు. ఆలయం ముందు గ్రిల్స్ ఏర్పాటు చేశారు. ఇక్కడికి విద్యుత్, రోడ్డు, తాగునీరు ఇలా అన్ని వసతులు కల్పించారు. జాతర నిర్వహణకు అన్ని ఏర్పాటు చేశారు.

ఏర్పాట్లు పూర్తి



సింగరాళ్ల మల్లన్న జాతర నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. స్వామివారి దయతో కొన్నేళ్లుగా గ్రామం చుట్టూ వడగండ్ల వర్షాలు కురవలేదు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ ముందు జాతర నిర్వహిస్తున్నాం.

- సిలివేరి జ్యోతి మల్లారెడ్డి, సర్పంచ్

కార్మికుల సంక్షేమం, హక్కుల సాధనే సీఐటీయూ లక్ష్యం

- మహేంద్రా కార్మికుల అభినందన సభలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు





నవతెలంగాణ-జహీరాబాద్

కార్మికుల సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా సీఐటీయూ ఎర్రజెండా పనిచేస్తున్నదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. శుక్రవారం రాత్రి మహేంద్ర అండ్ మహేంద్ర టెక్నీషియన్స్ కాలనీలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహీంద్రా అండ్ మహీంద్రాలో కార్మికుల సంక్షేమం కోసం సీఐటీయూ ద్వారా మెరుగైన చారిత్రాత్మక వేతన ఒప్పందం జరిగిందన్నారు. అనేక రకాల సౌకర్యాలు సాధించామన్నారు. అయితే కార్మికుల మధ్య చీలికలు తెచ్చేందుకు కొన్ని సంఘాలు, యూనియన్లు ప్రయత్నాలు చేస్తున్నాయని.. వాటిని తిప్పి కొట్టాలన్నారు. రిటైర్మెంట్ తప్ప రిక్రూట్మెంట్ లేని సందర్భంలో మహీంద్రా లాంటి ప్రయివేట్ రంగంలో కూడా కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తూ.. మహిళా పర్మినెంట్ కార్మికుల వ్యవస్థను తెస్తూ 58 నుంచి 60 ఏండ్ల వయస్సుకు పెంచిన ఘనత కూడా సీఐటీయూకే దక్కుతుందన్నారు. టైం టు టైం అగ్రిమెంట్ చేసినం దుకు ఇతర యూనియన్ల వారు కూడా సీఐటీయూను అభినందించాలని పలికారు. కోవిడ్ సమయంలో కూడా తాను యజమాన్యంతో చర్చలు జరిపి కార్మికుల కొందరికి వేతనాలు ఇప్పించేందుకు కృషి చేసినట్టు తెలిపారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం మాట్లాడుతూ.. ట్రాక్టర్ ప్లాంట్‌లో ఉన్న ఇతర యూనియన్ కార్మికులకు ఏ విధమైన వేధింపులు ఉన్నాయో.. ఒక్కసారి వారిని అడిగితే తెలుస్తుందన్నారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ సాయిలు, యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, సీఐటీయూ జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్ మహిపాల్, సిబిఎల్, సాండ్విక్, పిరామల్, మహీంద్రా ట్రాక్టర్, రకుల్, పెన్నార్ తదితర యూనియన్ల నాయకులు బాగా రెడ్డి, రామారావు, సూర్యకాంత ,మల్లేష్ ,కనక రెడ్డి, వీరయ్య గౌడ్ ,శ్రీకాంత్, కిరణ్, సురేష్ , ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఆటపాటలతో అలరించిన కార్మికుల కుటుంబాలు..

కార్మికుల కుటుంబ సభ్యులు వేదికపై చేపట్టిన ఆటాపాటలు అందరినీ అలరించాయి. నూతనంగా చేరిన మహిళా కార్మికులు తమ కుటుంబ సభ్యులతో వచ్చి చుక్కరాములను పూలబకెలతో మాలలతో అభినందించారు.

15 నుంచి కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

- జిల్లాలో 11 కేంద్రాలు.. క్వింటాల్ ధర రూ.6600
- అదనపు కలెక్టర్ వీరారెడ్డి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ఈనెల 15 నుంచి కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో వ్యవసాయ, మార్క్ఫెడ్, మార్కెటింగ్, సహకార తదితర శాఖల అధికారులతో కందుల కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లాలో 90,658 ఎకరాల్లో కంది పంట సాగైందని, సుమారు 54,394 మెట్రిక్ టన్నులు దిగుబడి వచ్చే అవకాశమున్నట్టు అంచనా ఉందన్నారు. జిల్లాలో 11 కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆ మేరకు ఆయా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్, కంగ్టి, సదాశివపేట, న్యాల్కల్ వ్యవసాయ మార్కెట్ కమిటీలలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మనూర్, సిర్గాపూర్, కొండాపూర్, జహీరాబాద్, కోహిర్, న్యాల్కల్ వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో, మార్క్స్(వరం) ద్వారా రాయికోడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కొనుగోలుకు సంబంధిత అధికారులు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం కందులు క్వింటాలుకు రూ.6,600 మద్దతు ధర ప్రకటించిందన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, డిజిటల్ కాంటాలు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారికి సూచించారు. అదేవిధంగా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లను ఫైనలైజ్ చేసి రవాణా ఏర్పాట్లు చేయాలని, గోడౌన్లను గుర్తించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కొనుగోళ్లు విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మార్క్ఫెడ్ అధికారి శ్రీదేవి, వ్యవసాయ శాఖ జేడి నరసింహారావు, జిల్లా సహకార అధికారి తుమ్మ ప్రసాద్, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజర్ బజార్, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

బసవేశ్వర ప్రాజెక్ట్ గురించి ఎమ్మెల్యేతో చర్చించిన సీఎం

నవతెలంగాణ-నారాయణఖేడ్



నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, బసవేశ్వర ప్రాజెక్ట్ పనులపై ఖేడ్ ఎమ్మెల్యే కే.మాణిక్‌రావు శనివారం సీఎం కేసీఆర్‌ను కలిసి చర్చించారు. నియోజకవర్గంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరితగతిన చేయాలని ఎమ్మెల్యే కోరగా.. సీఎం వెంటనే స్పందించి నిర్మాణ సంస్థ అయిన మేఘ ఇంజనీరింగ్ ప్రతినిధులను పిలిచి, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారన్నారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. బసవేశ్వర ప్రాజెక్టు పూర్తి చేసుకున్న తర్వాత నారాయణఖేడ్ ప్రాంతంలో రైతన్నలకు నీటిపారుల ఇబ్బందులు తొలగుతాయన్నారు. నియోజకవర్గంలో రైతన్నలు యాసంగికి చెరుకు, వరి నాట్లు వేసే సమరంలో నిమగ్నమై ఉన్నారన్నారు. అయితే రైతులకు కొంత కరెంట్ కోతలు ఇబ్బందిగా ఉన్నాయని తెలుపగా.. సానుకూలంగా స్పందించి ట్రాన్స్కో సీఎండీ ప్రభాకర్‌రావును ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లాలో బీఆ ర్ఎస్ పాగా వేయడానికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని కేసీఆర్ అభినందించారన్నారు. అనంతరం రానున్న రోజులల్లో బీదర్‌లో బీఆర్ఎస్‌ను మరింత ముందుకి తీసుకెళ్లే బాధ్యత నీదే అని ఎమ్మెల్యేను భుజం తట్టి ప్రోత్సహించారు.

మోడల్ స్కూల్‌కు ఫ్యాన్లు,ట్యూబ్ లైట్లు అందజేత

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని మోడల్ స్కూల్ భవనాన్ని అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పెడతల బాలమణి-ప్రతాప్ రెడ్డి శనివారం సందర్శించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే రూ.25వేల విలువ గల ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, ఎల్ఈడి డూమ్ లైటుతోపాటు రూ.30 వేల విలువ గల సేఫ్టీ గేటు మోడల్ స్కూల్ హాస్టల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, సర్పంచ్ లఫోరం మండల అధ్య క్షులు పెడతల ఎల్లా రెడ్డి, మోడల్ స్కూల్ హాస్టల్ ఇంచార్జి నాజియా సల్మా, సిబ్బంది, గ్రామ ప్రజలు ప్రతాప్ రెడ్డి దంపతులకు ధన్యవాదాలు తెలిపారు.

నవతెలంగాణ

వెన్నెల సాహితీ సంగమం నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-సిద్దిపేట

వెన్నెల సాహితీ సంగమం సర్వసభ్య సమావేశంలో సిద్ధిపేట నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారులు అశోకరాజు, కొండి మల్లారెడ్డి, పరిశీలకులు రాంచందర్ రావులు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ గౌరవాధ్యక్షులుగా జీడిపల్లి రాంచంద్రరావు, అధ్యక్షులుగా వంగర నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పర్కపెల్లి యాదగిరి, ఉపాధ్యక్షులుగా స్రవంతి మహిపాల్, ఉప్పలపద్మ, మల్లావరుపుల త్రివిక్రమశర్మ, కామిని సుధాకర్, కార్యదర్శులుగా గుమ్మన్నగారి బాలసరస్వతి, పిడిశెట్టి రాజు, పిల్లి మహేందర్, అంకుగారి ఉమాశంకర్, కోశాధికారిగా మోరమోహన్, కార్యవర్గసభ్యులుగా వంగాగాలిరెడ్డి, గౌర్రాజు అశోకరాజు, రాగిచెట్టు మహేష్, దొంగల యెల్లారెడ్డి, ఎడ్ల వెంకటనర్సింహారెడ్డి, తాళ్ళ యేసురాజ, గౌరవ సలహాదారులుగా మహమ్మద్ మహమూద్ పాషా, కొండి మల్లారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

బీజేపీ ప్రభుత్వంపై అంతిమ యుద్ధం చేద్దాం



నవతెలంగాణ-గజ్వేల్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం బీజేపీ ప్రభుత్వంపై అంతిమ యుద్ధం చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ముంద్రాజ్ కృష్ణ మాదిగ అన్నారు. శనివారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో బీజేపీ ద్వంద వైఖరి అవలంబిస్తుందన్నారు. ఇక నుంచి బీజేపీపై యుద్ధం చేస్తామన్నారు. ఇందులో భాగంగానే జనవరి 11వ తేదిన బెంగుళూరులో ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను నిర్వహిస్తున్నామని వాటిని విజయవంతం చేయాలన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చట్టబద్ధత కోసం మాదిగ జాతి రాజీలేని పోరాటం చేస్తున్నా పాలకవర్గాలు నమ్మించి మోసం చేస్తున్నాయని అన్నారు. 2014 ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ దారుణంగా ద్రోహం చేసిందన్నారు. బీజేపీ చేసిన నమ్మకద్రోహాన్ని మాదిగ ప్రజల్లోకి తీసుకెళ్లి తగిన గుణపాఠం చెప్పే విధంగా జాతిని సిద్ధం చేయాల్సిన బాధ్యత మాదిగ యువతరం మీదనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గజ్వేల్ మండల ఇంచార్జి ఉబ్బని ఆంజనేయులు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు పొట్ట కరుణాకర్, పైసా బాబు, ములుగు స్వామి, ముంద్రాతి నవీన్, బాలరాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై,కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1600 మీటర్లు రన్నింగ్ పాసైన అభ్యర్థులందరికి ఎగ్జామ్ అవకాశాన్ని కల్పించాలని, మల్టిపుల్ ప్రశ్నలకు 7 మార్కులు కలపాలని, హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రిలిమ్స్‌లో తప్పిన మార్కులను కలపాలని, సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని, ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులతో చలో అసెంబ్లీకి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి కర్నూల నవీన్, కమిటీ సభ్యుడు చెప్పాల సంతోష్, నేహ, వరలక్ష్మి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మండల ఈఎల్‌టీపీ సంబరాలు



నవతెలంగాణ-మర్కుక్

మన ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఇంగ్లీషులో స్పెల్ విజార్డ్ స్టోరీ టెల్లింగ్ కాంపిటీషన్స్‌ను పాల్గొని అద్భుతమైన ప్రదర్శన కనబర్చారని మర్కుక్ ఎంఈవో ఉదయ భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలలో ఐదు ఉన్నత పాఠశాలలు, ఒక ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి 24 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈఎల్టీపీ మండల కన్వీనర్ ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ స్టోరీ టెల్లింగ్ కాంపిటేషన్ మొదటి బహుమతి-ఎం. భాను ప్రసాద్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్)కు రాగా, ద్వితీయ బహుమతి - బి అఖిల (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్)కు వచ్చిందన్నారు. స్పెల్ విజార్డ్ పోటీలోమొదటి బహుమతి - బి నాగచైతన్య రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాములపర్తి, సెకండ్ ప్రైజ్ ఎం. నేహ కేజీబీవీ మర్కుక్ విజేతలకు ప్రశంస పత్రం, మెమెంటు, డిక్షనరీ గ్రామర్ పుస్తకాలను బహుమతులు అందజేశారు. ఈ బహుమతులను గజ్వేల్ లోని జ్ఞాన సరస్వతి జూనియర్ కళాశాల వారి ఆర్థిక సహకారంతో బహుమతులను , ప్రతి విద్యార్థికి పరీక్ష ప్యాడ్ పెన్నులను పార్టిసిపేషన్ బహుమతిగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, నోడల్ అధికారి సుగుణాకర్, ఎల్టీటీఈ కన్వీనర్ శ్రీనివాసరావు, కో- కన్వీనర్ యాదగిరి, ఉపాధ్యాయులు రమణారావు, షరీఫ్ సుభాష్ చందర్, రామకృష్ణారెడ్డి, నాగదేవత, పాఠశాల ఉపాధ్యాయులు నారహరి, ప్రసాద్ పద్మా రెడ్డి, నాగేశ్వరరావు, విద్యాధర్ రెడ్డి, వందన, లావణ్య, భ్రమరాంబ, సిద్ధయ్య, వెంకటేశ్వర్లు, సీఆర్‌పీ నాయక్ తదితరులున్నారు.



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల ఈఎల్‌టీపీ సంబరాలను నిర్వహించినట్లు ఈఎల్‌టీపీ మండల కన్వీనర్ ఆరే లక్ష్మీ నరసయ్య తెలిపారు. విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్,స్పెల్ విజార్డ్‌లపై విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు ఈ పోటీలలో స్పెల్ విజార్డ్ లో ప్రథమ బహుమతి సఫియా రుక్సానా, ద్వితీయ బహుమతి ఆరే జాహ్నవి, స్టోరీ టెల్లింగ్‌లో ప్రథమ బహుమతి జి నాగశ్రీ, ద్వితీయ బహుమతి ఏ ప్రసన్నలు విజేతలుగా నిలిచారు. వీరికి ప్రశంసా పత్రాలు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల్ డివిజన్ ఆంగ్ల ఫోరం రెప్రెజెంటేటివ్ ఎన్ రామకృష్ణ, జిల్లా కౌన్సిలర్ తలారి కనకయ్య, మండల కో కన్వీనర్ వేదవతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుగా భాగ్య రేఖ



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ నూతన తహశీల్దారుగా కె.భాగ్య రేఖ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహశీల్దారుగా విధులు నిర్వహించిన భవాని బదిలీపై గజ్వేల్ తహశీల్దారు కార్యాలయంలో ఎలక్షన్ డీటీగా వెళ్లారు. గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో డీటీగా విధులు నిర్వహించిన భాగ్య రేఖ మర్కుక్‌కు వచ్చారు. ఈ సందర్భంగా మర్కుక్ నూతన తహశీల్దారు భాగ్య రేఖ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

తహశీల్దారును కలసిన నాయకులు



మర్కుక్ నూతన తహశీల్దారుగా భాగ్యరేఖ శనివారం బాధ్యతలు చేపట్టారు. మర్కుక్ ఎంపీటీసీ సాయిరెడ్డి చైతన్య శంకర్ రెడ్డి, మర్కుక్ మాజీ ఎంపీటీసీ సాయిరెడ్డి గీతరాంరెడ్డి, భావానందపూర్ మాజీ సర్పంచ్ కానమైన లావణ్య కర్ణాకర్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. నాయకులు క్రాంతి కుమార్, మొర్సు కిషోర్ రెడ్డి, సంజీవరెడ్డి, నాగరాజు,ప్రవీణ్ , తదితరులున్నారు.

వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ ఉపాధ్యక్షులుగా గంప శ్రీనివాస్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట వాసవి క్లబ్ సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్‌ను 2023 సంవత్సరంకుగాను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి నియామక పత్రాన్ని శనివారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ కు విశేష సేవలు అందించడం ద్వారా తనకు ఈ పదవి వచ్చిందన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్‌లో సుమారు 2000 క్లబ్‌లు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లోనే కాకుండా విదేశాల్లో కూడా సామాజిక సేవలు అందిస్తూ, ప్రతి సంవత్సరం సుమారు 40 కోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తన నియామకానికి సహకరించిన అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రికి, పూర్వ అధ్యక్షులు యాద నాగేశ్వరరావుకి, కార్యదర్శి ఇరుకల్ల రామకృష్ణకి కృతజ్ఞతలు తెలిపారు. తన పదవి కాలంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్‌లో ఉన్న అన్ని క్లబ్‌ల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గంప శ్రీనివాస్ నియామకం పట్ల సిద్దిపేట వాసవి క్లబ్ జిల్లా నాయకులు మంకాల నవీన్ కుమార్, యాద శ్రీనివాస్, గంప కృష్ణమూర్తి ,పుల్లూరి శివకుమార్, వాసవి శ్రీనివాస్, తడకమడ్ల శంకరయ్యా, పుల్లూరి శ్రీనివాస్, సిద్దిపేట వాసవి క్లబ్ అధ్యక్షులు చింత ప్రసాద్, కార్యదర్శి చక్కిలం రవీందర్, కోశాధికారి మద్ది వేణు, మరియాల వీరేశం, శంకర్, గరిపల్లి శ్రీనివాస్‌లు తదితరులు అభినందించారు.

ప్రజలకు కంటి వెలుగు ప్రాధాన్యతను వివరించాలి

జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజారెడ్డి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమ ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి అన్నారు. శనివారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లకావత్ మానస అధ్యక్షతన అధికారులు, ప్రజాప్రతినిధులతో కంటి వెలుగు కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. 18 తేదీ నుంచి మే 26వ వరకు కంటి వెలుగు కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాలలో నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమం తేదీలను ప్రతి గ్రామానికి కేటాయిస్తామన్నారు. ఏసీపీ వాసాల సతీష్, ఎంపీడీవో కుమారస్వామి, ఎస్సై తాండ్ర వివేక్, ఎంపీఓ సత్యనారాయణ, మార్కెట్ మాజీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు గంగం మదన్మోహన్ రెడ్డి, తరాల లతా మహేందర్, పోలవేణి లత, సంపత్, బత్తుల సునీత శ్రీనివాస్, గీకురు రాజేశ్వరి వెంకటేశం, కేశిరెడ్డి రామచంద్ర రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-మద్దూరు

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంపై మండల పరిషత్ కార్యాలయంలో మద్దూరు లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో సర్పంచులకు ఎంపీటీసీలకు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు రజిత , సౌజన్యలు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజాప్రతినిధులు అధికారులు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా మొయినుద్దీన్, ఎంపీటీసీ బొప్ప కనకమ్మ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ సీతారాముల తెలిపారు. శనివారం కళాశాలలో మహిళా సాధికారత విభాగం, ఎన్ఎస్ఎస్, ఐక్యూఏసి ఆధ్వర్యంలో విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సువర్ణ దేవి, స్రవంతి, జ్యోతి, రవికుమార్ , సౌజన్య, కిషోర్, హరి ప్రసాద్, కమలాకర్, కరుణాకర్ , జయశ్రీ, చాంద్, సత్తం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎల్లా, స్కైర్ట్ తెలంగాణ, భారతి ఫౌండేషన్ సౌజన్యంతో మండలస్థాయి పోటీలు

నవ తెలంగాణ ములుగు

ఎల్లా,స్కైర్ట్ తెలంగాణ ,భారతి ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఇంగ్లీష్ స్టోరీ టెల్లింగ్ , స్పెల్ విజార్డ్ ములుగు మండల స్థాయి పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్షీరసాగర్ లో శనివారం జరిగాయి. ఇందులో మండలంలో ఉన్న ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు నలుగురు చొప్పున పోటీల్లో పాల్గొన్నారు. ఉదయం నిర్వహించిన పోటీలకు మధ్యాహ్నం విజేతలను ప్రకటించారు. స్పెల్ విజార్డ్ మొదటి స్థానంలో టి. కార్తికేయ జెడ్పిహెచ్ఎస్ బండ తిమ్మాపూర్, రెండవ స్థానంలో పి. హిందూ కేజీబీవీ ములుగు, మూడో స్థానంలో జే. హారిక జడ్పిహెచ్ఎస్ ములుగు . స్టోరీ టెల్లింగ్ కాంపిటీషన్లో మొదటి స్థానంలో అక్షయ జడ్పీహెచ్ఎస్ ములుగు, రెండవ స్థానంలో బి. నవీన కేజీబీవీ ములుగు మూడవ స్థానంలో డీ. లిఖిత కేజీబీవీ ములుగు విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీరిని ములుగు మండలం తరపున జిల్లా స్థాయికి ఎంపిక చేయబడ్డారని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు లైన్స్ క్లబ్ ఆఫ్ సిద్దిపేట వారి సహకారంతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ క్షీరసాగర్ ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశం ,బండ తిమ్మాపూర్ ప్రధానోపాధ్యాయులు మల్లేశం ,ఇంగ్లీష్ ఉపాధ్యాయులు జొన్న శ్రీనివాస్ రెడ్డి , నా రెడ్డి తిరుపతి రెడ్డి మండల కన్వీనర్ ఎస్ జ్యోతి మరియు వివిధ ఉన్నత పాఠశాలలో బోధించే ఆంగ్ల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

ఎంపీటీసీ కుటుంబానికి అండగా ఉంటాం

– దుబ్బాక ఎమ్మెల్యే మాధవని రఘునందన్ రావు

నవ తెలంగాణ రాయపోల్



రాయపోల్ ఎంపి టిసి బ్యాగరి యాదమ్మ అకాల మరణం తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయపోల్ ఎంపీటీసీగా గత మూడు సంవత్సరాలుగా సేవలందించి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడం చాలా బాధాకరమని, ఈ విషయం ఎంతో విషాదాన్ని మిగిల్చిందన్నారు. ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. ఎంపీటీసీ యాదమ్మ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అధైర్య పడవద్దని ఆమె కుమారుడు సతీష్ ను ఓదార్చారు. బిజెపి మండల అధ్యక్షులు వెంకట గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి రామచంద్రం, బీజేవైఎం మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి, శక్తి కేంద్రం ఇంచార్జి నీల స్వామి, సీనియర్ నాయకులు రాజా గౌడ్, తిరుపతిరెడ్డి, అనాజీపూర్ చంద్రం, హరికృష్ణ గౌడ్, రాజు గౌడ్, సుఖేందర్, సంతోష్, రవి, షాదుల్ పాల్గొన్నారు.

కంటివెలుగుపై అవగాహన



నవ తెలంగాణ-రాయపోల్

రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా ప్రజలందరూ చక్కనైన కంటిచూపుతో సృష్టిలో ఉన్న ప్రకృతిని అంతా ఆస్వాదించాలని కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రారంభించడం జరుగుతుందని రాయపోల్ ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి అన్నారు.శనివారం రాయపోల్ మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో రెండో విడత పల్లె వెలుగు కార్యక్రమం పై ప్రజాప్రతినిధులు, అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి మెరుగైన కంటి చూపు ఉండాలనే ఉద్దేశంతో ఉచితంగా గ్రామాలలో శిబిరాలు నిర్వహించి కంటి వెలుగు కార్యక్రమంలో కళ్లద్దాలు మందులు అందించడం జరుగుతుందని, సమస్య ఎక్కువ ఉన్నవారిని జిల్లా ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. దేశంలోనే ఆరోగ్య సూచీలో తెలంగాణ రాష్ట్ర మూడవస్థానంలో ఉందని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన వైద్య సౌకర్యాలను ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పల్లె వెలుగు కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాలలో చేపట్టడం జరుగుతుందని, 18 సంవత్సరాలు పైబడి వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, వైద్యాధికారి డాక్టర్ మహరాజ్, రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య

నవ తెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గంలోని భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్ సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో భూ సమస్యలు ఉన్నాయని, అనేక సంవత్సరాలుగా రైతులు భూ సమస్యల పరిష్కారించాలని తిరిగినా పరిష్కారం కావడంలేదని పేర్కొన్నారు. ధరణి వచ్చిన తర్వాత అనేక రూపాల్లో రికార్డులు తప్పుగా నమోదు అయ్యాయని చెప్పారు. దీనిని కరెక్షన్ కోసం, మిస్సింగ్ వివిధ రూపాల్లో దరఖాస్తులు చేసిన రావడంలేదని అన్నారు. తమ చేతుల్లో లేదని కోర్టుకు వెళ్లాలని రెవెన్యూ అధికారులు చెబుతున్నారని అన్నారు. రెవెన్యూ అధికారులు చేసిన తప్పులకు రైతులు బలి కావాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ అధికారులతో రెవెన్యూ కోర్టు ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆచరణలో చేయలేదని అన్నారు. రికార్డులో ఒకరు కబ్జా మీద మరొకరు ఉండడం జరిగిందని రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కారం చేస్తామని, సాదాబైనా భూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపినా ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదని అన్నారు. ధనవంతులకు భూస్వాములకు క్షణాల్లో రికార్డులు మారుతున్న సాధారణ ప్రజలకు మాత్రం నక్షత్రాలు చూపించడం జరుగుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు ఉద్యమంలోకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాల నరసయ్య రాజు ,రంగారెడ్డి, నర్సింలు ,హమ్మద్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

నవ తెలంగాణ-గజ్వేల్



ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు పరిధి క్యాసారం గ్రామంలో అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు వేగవంతం చేయాలని, నిధుల కొరత లేదని అన్నారు. నియోజకవర్గంలోని 177 గ్రామాలు అభివృద్ధి పథంలో కొనసాగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తగిన నిధులు కేటాయించారన్నారు. రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రత్యేక దృష్టితో గజ్వేల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. గజ్వేల్, తూప్రాన్, జగదేవ్‌పూర్, మర్కుక్, కొండపాక, వర్గల్, ములుగు, కుక్కునూరుపల్లి మండలాల్లో అభివృద్ధి మరింత చేస్తామన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని చెప్పారు. గజ్వేల్‌ను అభివృద్ధి చేసి దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. 60 సంవత్సరాలు జరగని అభివృద్ధి 8 సంవత్సరాలలో గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిందన్నారు. మున్సిపల్ అధికారులు పనులను పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అండర్ డ్రైనేజీ పనులు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ప్రవీణ్, కొండపోచమ్మ డైరెక్టర్ నిమ్మ రమేష్, స్థానిక నాయకులు మహిపాల్ రెడ్డి, ఇంద్రారెడ్డి, ఇంజనీర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



కార్యకర్తలు సైనికుల్లా పనిచేయడం ద్వారానే వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాగలమని సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ పాలక్ మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం పీఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ వర్చువల్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి అసెంబ్లీ స్థానంలో ఉన్న 280 పోలింగ్ బూతుల్లో 22 మంది చొప్పున అన్ని కమిటీలు వేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మంతరెడ్డి, అసెంబ్లీ ప్రబారి జయశ్రీ, అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, రాష్ట్ర నాయకులు కోవూరు సంఘమేశ్వర్, జిల్లా నాయకులు దయాకర్‌రెడ్డి, సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు రవిశంకర్, కొండాపూరం జగన్, బీజేవైఎం నాయకులు పవన్ ముదిరాజ్ పాల్గొన్నారు.

తల్లి బట్టలు చెరువులో కలపడానికి వెళ్లి మృత్యువాత

నవ తెలంగాణ ములుగు



తల్లి బట్టలు చెరువులో కలపడానికి వెళ్లి ప్రమాదవశాత్తు అదే చెరువులో నీట మునిగి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కొక్కొండ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై రంగా కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరు గ్రామానికి చెందిన పెద్దోళ్ల బాబు 4 వ తారీకు బుధవారం తన తల్లి యదాడి మాష్కం ఉన్నందున కొన్ని బట్టలు చెరువులో కలవడానికి వెళ్ళి ,అట్టి చెరువులో స్నానం చేస్తుండగా ఫిట్స్ వచ్చి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతిచెందడాని, ఈ రోజు కొక్కొండ గ్రామంలోని చెరువులో శవం లభించింది అని తెలిపారు.

ఎంపీటీసీ యాదమ్మ మరణం తీరనిలోటు



నవ తెలంగాణ-రాయపోల్

రాయపోల్ ఎంపిటిసి బ్యాగరి యాదమ్మ అనారోగ్యంతో మృతి తీరని లోటు అని ఓయూ జెఏసి చైర్మన్, ప్రజా కళాకారులు దరువు అంజన్న అన్నారు. శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. యాదమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ యాదమ్మ కుమారుడు సతీష్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశాడని ఎన్నో పోరాటాలు, ధర్నాలు, రాస్తారోకోలలో నాతోపాటు కలిసి పనిచేయడం జరిగిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమంలో పని చేసినందుకు ఉద్యమకారులను గుర్తించి ఎంపీటీసీ మహిళా రిజర్వేషన్ రావడంతో సతీష్ కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ టికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ దురదృష్టవశాత్తు ఎంపీటీసీ పదవి పూర్తికాకముందుకే యాదమ్మ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఉద్యమ కాలంలో ఎలాగైతే అండగా ఉన్నామో ఇప్పుడు కూడా అలాగే వారి కుటుంబానికి సతీష్ కు ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ జర్నలిస్ట్ సాయన్న, గ్రామస్తులు సంతోష్ రెడ్డి, విష్ణు, స్వామి, నవీన్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో తొగుట మండలం భేష్

అడిషనల్ డీఆర్డీఓ కౌసల్య దేవి

నవతెలంగాణ–తొగుట

సిద్దిపేట జిల్లాలోని అన్ని మండలంలో కెల్లా ఉపాధిహామి పథకం కూలీలకు పనులు కల్పిచడంలో తొగుట మండలం భేష్ అడిషనల్ డీఆర్డీఓ కౌసల్య దేవి అన్నారు.శుక్రవారం 2019 సంవత్సరం నుండి 2022 వరకు జరిగిన పనులపై 13వ విడత సామా జిక తనిఖీ బృందం ప్రజావేదికలో పూర్తి సమా చారాన్ని గ్రామాల వారీగా చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2022 డిసెం బర్ 21 నుండి 2023 జనవరి 5 వర కు మండలం లో ఉపాధిహామి పథకంలో ప్రభుత్వం నిర్వహిం చిన పనులపై అన్ని గ్రామాలలో 2308 పనులపై ఎస్ఆర్పి బద్రినాయక్ సామాజిక తనిఖీ బృందం 15 రోజులో పూర్తి చేశారని అన్నారు.ఈ మేరకు జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధుల సమ క్షంలో తనిఖీ బృందం పరిశీలిం చిన అంశాలను ప్రజావేదికలో వెల్లడిస్తున్నామని అన్నారు.2308 పనులకు రూ.14.12 కోట్లు నిధులు ఖర్చు చేశారు పేర్కొన్నారు.పనులు చేసిన కూలీలకు సంబం ధిత రికార్డుల్లో తప్పిదాలు జరిగినట్టు తనిఖీ బృందం గుర్తించింది చెప్పారు.తప్పిదాలకు పాల్ప డిన వారి నుండి రూ.33 వేల సొమ్ము రికవరి చేసి నట్లు చెప్పారు.రూ.14.12కోట్ల ఖర్చులో కేవలం రూ. 84516 రికవరీ కావడం గమనార్హం అన్నారు. తప్పిదాలకు పాల్పడిన పంచాయతీ కార్యదర్శు లు, సాంకేతిక సహాయకులకుక్షేత్రసహాయకులు రూ.50వేలు జరిమాన విధించామని తెలిపారు. ఎల్లారెడ్డిపేట, తుక్కాపూర్, జప్తిలింగారెడ్డిపల్లి, లింగాపూర్ పంచాయతీ కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీచేశామని అన్నారు.భాగా పని చేసిన గుడికందుల, వెంకట్రావుపేట పంచాయతీ కార్యదర్శులు రజనీకుమారి, ఎ.నర్సింగ రావు, ఈసీ రమేష్, సాంకేతిక సహాయకులు శ్రీనివాస్ ను శాలు వలతో సన్మానించారు.జిల్లాలోనే తొగుట మండ లం ఉపాధిహామి పనుల నిర్వహనలో కూలీలకు మెరుగైన సేవలందిస్తుందని అధికారులు కితాబు ఇచ్చారు. డీఆర్డీవో గోపాలరావు, అదనపు డీఆర్డీవో కౌసల్యదేవి, విజిలెన్స్ అధికారి వి ప్రభాకర్, ఈజీఎస్ అంబుడ్స్మెన్ పర్సన్ ఖాజా హరీఫ్ అలీ, వైస్ఎంపీపీ శ్రీకాంత్రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొమరయ్య, సర్పంచులు కొండల్ రెడ్డి, బొడ్డు నర్సింలు, గంగానిగాళ్ల మల్లయ్య, ఎంపీడీవో శ్రీధర్, ఏపీవో కిషన్ తదితరులు పాల్గొన్నారు.



బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



నవతెలంగాణ-రాయపోల్

బడి బయట పిల్లలు బడిలోనే ఉండాలని పెద్దలు మాత్రమే పనికి వెళ్లాలని సీఆర్పీ యాదగిరి అన్నారు. బడి మానేసిన పిల్లల సర్వే సీఆర్పీ యాదగిరి ఆధ్వర్యంలో వడ్డేపల్లి నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో గ్రామపంచాయతీ సెక్రటరీ సర్పంచ్ చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, వేణు, అంగన్వాడీ టీచర్స్ యాదమ్మ, లావణ్య, రేణుక పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6 నుంచి 14 సంవత్సరాలలోపు పిల్లలందరూ పాఠశాలల్లో మాత్రమే ఉండాలన్నారు. అందరూ చదవాలి, అందరూ ఎదగాలని లక్ష్యంతో ఈ సర్వేను ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ సంవత్సరంలో నిర్వహించే సర్వేలో బడి బయట పిల్లలు ఎవరున్నా తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వారిని పాఠశాలలో చేర్పించేటట్లుగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. చాలా మంది పిల్లలు పదవ తరగతి పూర్తయిన తర్వాత రవాణా సౌకర్యం లేక ఇంటర్మీడియట్ చేయలేక మధ్యలో చదువు మానేస్తున్నారన్నారు. వారికోసం కూడా ఓపెన్ టెన్త్ ఓపెన్, ఇంటర్ వాటిని వినియోగించుకొని చదువు కొనసాగించాలని కోరారు.

బీసీ రత్న రాష్ట్ర అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో శనివారం సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు చాట్లపల్లి సర్పంచ్ రాచర్ల నరేష్ గుప్త, బీఆర్ఎస్ నాయకులు గర్నేపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఇటీవల బీసీ రత్న రాష్ట్ర అవార్డు పొందిన జర్నలిస్ట్ బలరాం ముదిరాజ్‌కు శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాచార్ల నరేష్ గుప్త మాట్లాడుతూ బలరాం జర్నలిస్ట్‌గా కొనసాగుతూ, సమాజ సేవలో ముందు వరసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న బలరాంకు హైదరాబాద్‌లో సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో బీసీ రత్న రాష్ట్ర అవార్డు రావడం అభినందనీయం అని వారికి చిరు సన్మానం చేయడం జరిగిందన్నారు. ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు.

తగ్గేదేలే..!

ఇసుక కాకపోతే మట్టి అక్రమ రవాణా

తోటపల్లిలో మాఫీయదారుల ఇష్టారాజ్యం
కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు



నవతెలంగాణ-బెజ్జంకి

తగ్గెదేలే..ఇటీవల సినిమాలో వచ్చిన మాట ప్రజల్లో అదరణ పొందింది. సినిమాలో మాటలు వింటాం... చేతలు చూస్తాం ..కాని నిజజీవితంలో తగ్గెదేలే అనే మాటకు కళ్లకు కట్టినట్టు మా ఇష్టం.మా ఇష్టానుసారంగా వ్యవహరిస్తాం.మాకేవ్వరూ లేరు అడ్డు.. మేమేవరికి భయపడిలేదు..తగ్గెదిలేదని నిరూపిస్తున్నారు మండల పరిదిలోని తోటపల్లి గ్రామానికి చెందిన పలువురు అక్రమ ఇసుక, మట్టి మాఫీయధారులు.అధికారుల కళ్లుగప్పి అక్రమంగా ఇసుక కాకపోతే మట్టి రవాణ చేస్తూ ఎందులో కూడా మేము తగ్గెదేలేదు అనే విధంగా వ్యవహరిస్తున్నారు. శనివారం వీరాపూర్-తోటపల్లి గ్రామ శివారులోని వరదకాల్వ ఆనకట్ట మట్టిని పదుల సంఖ్యల ట్రాక్టర్ల ద్వార రాత్రి సమయంలో యంత్రం సహయం ద్వారా అక్రమంగా తరలిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. గత కొద్ది ఎండ్లుగా తోటపల్లిలోని పలువురు మాపీయధారులు స్థానికుల అవసరాలను ఆసరాగా చేసుకుని ప్రకృతి ప్రసాదించిన వనరులను దోపిడీ చేసుకుంటూ దండుకోవడంలో దిట్టని గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చూసిచూడనట్టు వ్యవహరించడం వల్ల మాఫియధారులు అందినకాడికి దోపిడి చేసుకుంటూ దండుకుంటున్నారని గ్రామస్తులు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక చొరవ చూపి వరదకాల్వ రూపురేఖలు కొల్పోకుండా రక్షించాలని కోరుతున్నారు.



పార్టీకి మూల స్తంభాలు బూత్ లెవల్ అధ్యక్షులు

- సరల్ యాప్‌లో కేంద్ర పథకాలు, నిధుల వివరాలు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ఇన్‌చార్జి రాజేశ్వరరావు దేశ్ పాండే



నవతెలంగాణ-సిద్దిపేట

బీజేపీ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి రావాలంటే పార్టీకి మూల స్తంభాలైన బూత్ లెవల్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్చార్జిలు ముఖ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ఇన్చార్జ్ రాజేశ్వరరావు దేశ్ పాండే అన్నారు. శనివారం పట్టణంలోని కొండ భూదేవి గార్డెన్‌లో బీజేపీ బూత్ కమిటీ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకే సమయంలో 119 నియోజకవర్గాలలో బూత్ కమిటీల సమావేశం జరగడం పెద్ద విశేషమన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇస్తున్న నిధులు, కేంద్ర ప్రభుత్వ పథకాలను బూతు స్థాయి కార్యకర్తలకు తెలియజేయడం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, పార్టీ జాతీయ అధ్యక్షులు నడ్డా చేతుల మీదుగా సరల్ యాప్‌ను శనివారం ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ద్వారా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిధులను ఇవ్వడంలేదని ప్రచారం చేస్తుందని, వాటిని తిప్పి కొట్టడానికి ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులను ఇస్తే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వాటిని దారి మళ్ళించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, మార్పు ఎవరితో సాధ్యమని ప్రజలు ఆలోచిస్తున్నారని ఈ సమయంలోనే మనము వారికి చేరువ కావాలన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో బీజేపీ జెండాను ఎగరవేయడానికి అందరం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు నరేష్, రామచంద్రారెడ్డి, మల్లేశం, పరశరాములు, మల్లారెడ్డి, శ్రీనివాస్, ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు సైనికుడిలా పని చేయాలి

- దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు



నవతెలంగాణ-దౌల్తాబాద్

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు కోరారు. శనివారం దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ విఆర్ఆర్ గార్డెన్‌లో అసెంబ్లీ పాలక్ ఇంచార్జి అంజిరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో 253 బూత్‌ల నుంచి ప్రతి ఒక్కరూ హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను కార్యకర్తలకు వివరిస్తూ సీఎం కేసీఆర్ ఎనిమిదేళ్లుగా రాష్ట్రానికి చేసింది ఏమి లేదని విమర్శించారు. తెలంగాణ వచ్చినప్పటి నుంచి నేటి వరకు అబద్దాలు చెబుతూ పరిపాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఇకపై కేసీఆర్ అబద్దాలను నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని తెలంగాణ ప్రజానీకం మొత్తం బీజేపీ వైపు చూస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలతో మమేకమై ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేయాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని కార్యకర్తలకు సూచించారు. అంతకుముందు బూత్ కమిటీ సభ్యులతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వర్చువల్ ప్రోగ్రాంలో పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీర్ ఎస్ ఎన్ చారి, కో కన్వీనర్ గోవిందు, పార్లమెంటు కో కన్వీనర్ చింత సంతోష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి రోశయ్య బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పోతరాజు కిషన్, గడ్డమీది స్వామి వెంకట్ గౌడు, చిక్కుడు చంద్రం, దేవరాజు, భూపాల్, అరిగే కృష్ణ, భూపాల్ రెడ్డి, రామస్వామి గౌడ్, రంజిత్ గౌడ్, గంగాధరి రవీందర్, ఎన్ఎస్ నర్సింలు, యాదగిరి, అనిల్ రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రతి గ్రామంలో ప్రభుత్వం ఉచితంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, ఎంపీపీ గజ్జల సాయిలు అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో వైద్య సిబ్బంది, మండల సాయి అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరికి ఉచితంగా ప్రభుత్వం కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ గజ్జల సాయిలు, జడ్పీటీసీ లక్ష్మీ లింగంతో పాటు వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్నట్లు మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో ప్రజలకు కంటి పరీక్షలు చేయించి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ కొత్త పుష్పలత కోరారు. శనివారం దుబ్బాక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ ఓ శ్రీనివాస్ పాల్గొని పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామపంచాయతీల హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్‌కు మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రామవరం చంద్రశేఖర్ రెడ్డి ఎంపికవడం పట్ల మండల పరిషత్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం చంద్రశేఖర్ రెడ్డితో పాటు అతని భార్య తిమ్మాపూర్ ఎంపీటీసీ రామవరం మాధవిలను శాలువాతో సన్మానించారు. వైస్ ఎంపీపీ ఆస్క రవి, ఎంపీడీవో వి.భాస్కర శర్మ, డిప్యూటీ తహశీల్దార్ రాజిరెడ్డి, ఎంపిఓ నరేందర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు డా.హిమబిందు, డా.భార్గవి,మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, పలువురు పాల్గొన్నారు.



